
# కరీంనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

పాదయాత్ర ప్రారంభించిన ఎంపీ బండి సంజయ్

9లో...





# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 8, నవంబర్ 2023 16 పేజీలు

2 లో..

## బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే పెద్దపల్లికి

# మెడికల్ కాలేజీ మంజూరు చేస్తా

జిల్లా ప్రత్యేక కోర్టు భవనం మంజూరు చేస్తా

ప్రజాస్వామ్యంలో ఓటు అనేది వజ్రాయుధం లాంటిది

దాసరి మనోహర్ రెడ్డిని లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలి

ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో భాగంగా సిఎం కేసిఆర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది వజ్రాయుధం అన్నారు. ఓటు హక్కును ప్రజలు సక్రమంగా వినియోగించుకొని, ఐదు సంవత్సరాల పాలించుకునే నాయకులని ప్రజలు గమనించి, ఆ పార్టీకి ఓటు వేయాలని ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు మాట్లాడారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ పాలనలో తెలంగాణ ప్రజలు మౌలిక సదుపాయాలు లేక సిరిసిల్లలో చేనేత కార్మికులు ఉపాధి లేక ఎందరో మరణించారని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే

# రాష్ట్రం అధోగతే

2 లో..



**మంథని - ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మంథని నియోజకవర్గం అభివృద్ధికి వెయ్యికోట్ల ప్రత్యేక ప్యాకేజీని మంజూరుచేసి అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తానని అదేవిధంగా మంథనిలో బీసీ బిడ్డ పుట్ట మధును ఆదరించాలని బిఆర్ఎస్ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. ప్రజా ఆశీర్వాద సభలో భాగంగా మంగళవారం మంథని నియోకవర్గం కేంద్రంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.

అధికారంలోకి వచ్చాక మంథని అభివృద్ధికి వెయ్యికోట్ల ప్యాకేజీ

మంథనిలో బీసీ బిడ్డకు అవకాశం కల్పించండి

ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసిఆర్

## ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు పాటిస్తూ విధుల నిర్వహణ

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్
- రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్



16లో...

## బెటాలియన్‌ను తనిఖి చేసిన

# డిఐజి యమ్.యస్ సిద్ధిఖీ

2 లో..



**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:** బెటాలియం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిఐజి యమ్‌యస్ సిద్ధిఖీ అన్నారు. మంగళవారం వార్షిక తనీఖిలో భాగంగా సర్దాపూర్ 17వ బెటాలయంను డిఐజి సిద్ధిఖీ సందర్శించారు. మినిస్టిరియల్ స్టాఫ్‌కు సంబంధించిన విభాగాలను పరిశీలించారు.

# బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే పెద్దపల్లికి మెడికల్ కాలేజీ మంజూరు చేస్తా

మొదటి పేజీ తురువాయి..





అదేవిధంగా అనేక ప్రాంతాలలో ఎంతో మంది ఉపాధి లేక ఆత్మహత్యలు చేసుకునే వారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హయంలో కాల్వ శ్రీరాంపూర్, ఓదెల అనేక మండలాల్లో వ్యవసాయ రంగానికి సాగు నీరు లేక రైతులు పండించేందుకు కరెంట్ సరిగా లేకపోవడంతో లక్షల ఎకరాల్లో పంట సరిగ్గా పండక రైతులు నష్టపోయే వారని, అదేవిధంగా రైతులు పంటలు పండించేందుకు పొలాలకు వెళ్లే సమయంలో విద్యుత్ షాక్‌కు గురై అనేక మంది రైతులు చనిపోయారని, కాంగ్రెస్ పార్టీపై సిఎం కెసిఆర్ మండిపడ్డారు. రాహుల్ గాంధీకి ఎద్దంటే ఏంటో... ఏవుసం అంటే ఏమిటో తెలియని పరిస్థితిలో ఉన్నారని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్ రద్దు చేస్తామని అంటున్నారని, దీనిని తెలంగాణ ప్రజలు గుర్తు పెట్టుకోవాలని, గతంలో పట్టా పాసు బుక్కులు అందించే సమయాలలో ఒకరి పేరుకు బదులుగా ఒకరు తప్పుల తడకగా ఉండేదని, ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ధరణి పోర్టల్ ఏర్పాటు చేసి ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదురో ్కకుండా పట్టా పాస్ బుక్కులు, ఎలాంటి తప్పులు లేకుండా పట్టా పాస్ బుక్కులు అందిస్తున్నామని సిఎం కెసిఆర్ అన్నారు. అంతేగాకుండా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో సాగునీటి రంగానికి, రైతులకు నీటి పన్ను (సెస్సు) విధించే వారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం బిఆర్ఎస్ పార్టీ రైతులకు 24గంటలు ఉచిత కరెంట్‌తోపాటు లక్షల ఎకరాల పంట పొలాలకు ఎగువ పంట పొలాలకు సమృద్ధిగా సాగునీరు అందిస్తున్నామని సిఎం కెసిఆర్ పేర్కొన్నారు. 9 సంవత్సరాల టిఆర్ఎస్ పరిపాలనలో రైతులకు సాగునీటిపై ఎలాంటి పనులు విధించలేదని అన్నారు. ప్రపంచంలోనే తెలంగాణ రాష్ట్రం వరి సాగులో మూడు లక్షల కోట్ల టన్నులట పంటలు పండిస్తున్నారని, రెండవ స్థానంలో అగ్రగామిగా నిలిచిందని అన్నారు. అదేవిధంగారైతులు పంటలు పండించుకునేందుకు పెట్టుబడి సాయం కింద సంవత్సరానికి 10వేల రూపాయలు ప్రభుత్వం సహాయం అందిస్తుందని అన్నారు. అదేవిధంగా దేశంలో ఎక్కడా లేని విధంగా దళితులు అనేక సంవత్సరాలుగా ఆర్థికంగా ఎదగలేకపోవడంతో దానిని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు సమాజంలో ఆర్థికంగా గౌరవంగా జీవించేందుకు దళిత కుటుంబాలకు 10లక్షల రూపాయల సహాయం అందించామని తెలిపారు. అదేవిధంగా ప్రతి పేద వారింట్లో ఆడ పిల్లల వివాహానికి కల్యాణ లక్ష్మి కింద ఒక లక్ష 16వేల రూపాయలు, 13లక్షల కుటుంబాలకు కల్యాణ లక్ష్మి పథకం అందింపజేశామని అన్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రవసమైన ప్రతి బిడ్డకు కెసిఆర్ కిట్టుతోపాటు నగదు ప్రోత్సాహం అందించామన ఇపేర్కొన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు ఇలాంటి సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టాయని సిఎం కెసిఆర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో బిసిలకు బిసి బంధు, మైనారిటీలకు మైనారిటీ బంద్‌తోపాటు టిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టామని, 119 నియోజక వర్గాలలో వెనుకబడిన బిసిలకు ప్రత్యేక బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మేనిఫెస్టోలో కొన్ని మాత్రమే పేర్కొన్నప్పటికీ ప్రభుత్వం పేదలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టామని అన్నారు. గతంలో విద్యార్థులు మెడిసిన్ చేయాలంటే నాలుగు మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండేవని అన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లి విద్యనభ్యసించే వారిని ప్రస్తుతం తెలంగాణ అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి 33 జిల్లాల్లో అనేక మెడికల్ కాలేజీలు ఏర్పాటుకు కృషి చేసినామని తెలిపారు. ఈ సారి టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెద్దపల్లి జిల్లాకు మెడికల్ కాలేజీ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. టిఆర్ఎస్ ప్రభుత్వం కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాలను కలుపుకొని సౌలభ్యమైన పరిపాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. టిఆర్ఎస్ కార్యకర్తలు గ్రామ గ్రామానికి వెళ్లి ప్రతి గడప గడపకు వెళ్లి బిఆర్ఎస్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సిఎం కెసిఆర్ దిశా నిర్దేశం చేశారు. పెద్దపల్లి నియోజక వర్గంలోని ప్రజలు దాసరి మనోహర్ రెడ్డి ఆశీర్వదించి, మరోసారి లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని సిఎం కెసిఆర్ ప్రజలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చీఫ్ విప్ తానిపర్తి భాను ప్రసాద్ రావు, పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, జిహెచ్ఎంసి మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, నారదాస్ లక్ష్మణ్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్, కరీంనగర్ మాజీ మేయర్ రఘవీర్ సింగ్, జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతే

మొదటి పేజీ తురువాయి..

తెలంగాణ ప్రజలు ఎన్నికల వచ్చాయంటే పరేషాన్ కావద్దని ఆలోచించి అభివృద్ధి చేసేవారికి ఓటు వేయాలని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో ఎంతోమంది గారడివాళ్లు వవస్తారని వారి మాటలు నమ్మి ఓట్లు వేస్తే మళ్లీ అంధకారంలోకి తెలంగాణ పోతుందన్నారు. ఉద్యమ సమయంలో నీళ్ల నియామాకాలు నిధులు అంటూ పోరాటం చేశామని నేడు వాటిని సాధించుకుని ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. దేశంలో రాజకీయ పరిణితి చెందాలన్నారు. ప్రజాస్వామ్యంలో పరిణిత ఉంటే ప్రజాప్రతినిధులు పశువుల్లా అమ్ముడు పోరన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీల నడవడికలను ప్రజలు గమనించాలని ఎవరికి ఓట్లు వేస్తే మన తెలంగాణ సస్యశ్యామలంగా ఉంటుందో తెలుసుకోవాలన్నారు. బిసిలకు చాలా తక్కువ అవకాశాలు వస్తాయని వచ్చిన అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంథని నియోజవర్గంలో బిసి బిడ్డ పుట్ట మధుకు బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇచ్చిందని బిసి బిడ్డను గెలిపించుకునే భాధ్యత మంథని నియోజకవర్గంలోని బిసి, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ వర్గాల పైన ఉందన్నారు. రాష్ట్రంలో మళ్లీ మూడవసారి బిఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందదని బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మంథనిలో మరో పార్టీ ఎమ్మెల్యే ఉంటే అభివృద్ధి పనులు సక్రమంగా జరుగవన్నారు. ఓట్లు వేసే ముందు ప్రజలు ఆలోచించాలని ఎవరో చెప్పారని ఓట్లు వేయకూడదన్నారు. అదేవిధంగా డబ్బులకు ఓట్లను అమ్ముకోవద్దని ప్రజాస్వామ్యంలో ఓటు ఒక వజ్రాయుధమన్నారు. తెలంగాణ కోసం బిఆర్ఎస్ పారీ ఏంచేసిందో ప్రజలకు తెలుసునని అదేవిధంగా 50ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందో గమనించాలన్నారు. గతంలో ఉన్న తెలంగాణను ఉడగొట్టింది కాంగ్రెస్ పార్టీయేనని ఆనాడు ఇడ్లీ సాంబర్ ఉద్యమం సాగిందన్నారు. నేడు మళ్లీ తెలంగాణ ఉద్యమం ద్వార పోరాడి 33 పారీ ్టల మద్దతును కూడగట్టుకుని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. మంథని నియోజకవర్గంలో పివి నరసింహారావు హయాంలో ఏర్పాటు చేయతలపెట్టిన రింగ్‌రోడ్డును పుట్ట మదు ఎమ్మెల్యే అయిన తరువాత పూర్తి చేశాడని మంథని నియోజకవర్గం అభివృద్ధి కోసం రూ.1000కోట్లు నిధులు కేటాయించి ప్రత్యేక ప్యాకేజీద్వార ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధు తీసేస్తారని కేవలం 3గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా చేస్తారని ధరణిని తీసి బ ం గా ళ ఖా త ం లో కలుపుతామని చెపుతున్నారని ఇలాంటి వారు తెలంగాణకు అవసరమా అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు గౌరవంగా బతకటానికి వారిక రైతు బంధు, రైతు భీమా, రుణ మాఫీ లాంటి పథకాలను బిఆర్ఎస్



ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రజలకు ఉపయోగపడే పథకాలను రద్దు చేసి తిరిగి అధికారుల పెత్తనం ఉండే విధంగా పథకాలను అమలు చేస్తామని చెపుతున్న కా ంగ్రెస్ పార్టీకి బుద్ధిచెప్పాలన్నారు. నేడు రైతులకు దళారీ వ్యవస్థ లేకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నివిధాలుగా చర్యలు తీసుకుందని మళ్లీ కా ంగ్రెస్ ప్రభుత్వం వస్తే దళారీ వ్యవస్థ పుట్టుకొస్తుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ 3వేలనుండి 5వేల వరకు పెంచుకుంటూ పోతుందని అదేవిధంగా రైతుబంధు రూ.16వేలకు పెంచుతామన్నారు. కాంగ్రెస్ పార్టీలో డజన్‌మంది ముఖ్యమంత్రులు ఉన్నారని టికెట్లను అమ్ముకునే సంస్కృతి కాంగ్రెస్ పార్టీఅని ఆయన అన్నారు. మంథని నియోజకవర్గం అభివృద్ధి కోసం మూడవసారి అధికారంలోకి వచి ్చన తరువాత ఒకరోజు మొత్తం మంథనిలో ఉండి అదికారులతో సమీక్షలు నిర్వహించి ఈ ప్రాంత అభివృద్ధికి వెయ్యికోట్ల నిధులను కేటాయిస్తామన్నారు. అదేవిధంగా పుట్ట మదు కోరిన అభివృద్ధి పథకాలకు నిధులు మంజూరు చేస్తానని కొత్త మండలాలు ఏర్పాటు చేసుకుందామన్నారు. నియోజకవర్గం ప్రజలు బిసి బిడ్డ పుట్ట మదును ప్రజలు ఆదరించి అండగా నిలువాలాన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ మాజీస్పీకర్ మధుసూదనాచారి, పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్‌నేత, భూపాలపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మదు, మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజతో పాటు నియోజకవర్గంలోని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# గంగుల మాట ఇస్తే తప్పే వ్యక్తి కాదు

- బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు
- రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసేది బీఆర్ఎస్ మాత్రమే
- అభివృద్ధి చేసిన వారికే ఓటు వేయండి - ఎన్నికల ప్రచారంలో మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్, ప్రభాతవార్త :** కాంగ్రెస్, బీజేపీ పార్టీల అభ్యర్థులకు విలువైన ఓటు వేసి వృధా చేయొద్దని, ఆ రెండు పార్టీలు ఒకటేనని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు అధికారం కట్టబెడితే, మరోసారి తెలంగాణను ఆంధ్రలో విలీనం చేసినట్లవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర సంపదను కొల్లగొడుతారని అన్నారు. మంగళవారం కరీంనగర్ రూరల్ మండలంలోని ముగ్ధుంపుర్, మందులపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం మంత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ .. ఓటు అమూల్యమైనదని, అక్క ఓటు తప్పు జరిగితే తెలంగాణ మళ్ళీ అంధకారం అవుతుందని అన్నారు. నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడు కావాలా .. లేదా ఎన్నికలప్పుడే కనిపించి ఆ తరువాత కనిపించకుండా పోయే నాయకులు కావాలా ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. తాను ఎమ్మెల్యే కాక ముందు ముగ్ధంపూర్ ఎలా ఉండేది, ఇప్పుడు ఎలా ఉందో ఆలోచించుకోవాలన్నారు. సమైక్య పాలనలో రోడ్డు లేక ఇబ్బందులు పడ్డ రోజులు ఇంకా గుర్తున్నాయని, కానీ స్వయం పాలనలో ముగ్ధుంపూర్‌లో కొత్త రోడ్లను నిర్మించామన్నారు. గత పాలకులు ఎన్నికలప్పుడే కనిపించి మళ్ళీ కనిపించేవారు కాదని, నేను 2009 ఎమ్మెల్యేగా తొలిసారి గెలిచినప్పటి నుండి ప్రజల మధ్యనే ఉంటున్నానని అన్నారు. కరీంనగర్ అభివృద్ధి కోసం నాటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డిని నిధులు అడిగితే వెకిలిగా నవ్వాడే తప్పా, రూపాయి ఇచ్చిన పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్వయం పాలనలో కేసీఆర్ సీఎం అయిన తరువాత వందలాది కోట్లు తెచ్చి ముగ్ధుంపూర్‌ను అభివృద్ధి చేశానన్నారు. ఆ అభివృద్ధి ఇప్పుడు మీ కళ్ళముందే ఉందన్నారు. సమైఖ్య పాలనలో సాగునీటి కోసం కరెంటు కావాలని ఆందోళన చేస్తే నా కాళ్లు విరగగొట్టారని, ఇప్పటికి ఆ నొప్పి నన్ను వేధిస్తూనే ఉందన్నారు. సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు, కెనాల్‌లోని నీటిని అడ్డుకొని మన పొలాల్లోకి మళ్ళించిన దృశ్యాలు ఇంకా కళ్ళ ముందు కదలాడుతూనే ఉన్నాయన్నారు. ఇప్పుడు కెనాల్‌లో రెగ్యులేటర్ నిర్మించి సాగునీటి సమస్యను పరిష్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. పచ్చని తెలంగాణను మళ్ళీ ఆంధ్రాలో కలిపి దోచుకునేందుకు షర్మిల, కిరణ్‌కుమార్‌రెడ్డిలు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. వారికి అధికారం ఇక్కడి సంపదను దోచుకుంటారని ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో రైతులు భూమికి బరువయ్యే పంటలు పండిస్తూ సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఇప్పుడు ఒక్క ఓటు తప్పు జరిగితే తెలంగాణ మళ్ళీ అంధకారం అవుతుందన్నారు. తెలంగాణలో ఆంధ్రా వాళ్ళు పాగా వేసి ఇక్కడి సంపదను దోచుకుంటున్నారని గుర్తుచేశారు. ఆది నుండి నాకు అండగా నిలిచిన ముగ్ధుంపూర్ అంటే నాకు ఇష్టమని, అందుకే ఇక్కడ తెలంగాణలోనే ప్రతిష్టాత్మకమైన మహిళ బీఎస్సీ అగ్రికల్చర్ కాలేజీతో పాటు, పల్లె దవఖానాను ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. గంగుల మాట ఇస్తే తప్పే మనిషి కాదని, ఎన్నికల వేళ తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు మరోసారి కాంగ్రెస్, బీజేపీ పార్టీలు వస్తున్నాయన్నారు. ఈ ప్రాంత ఎపంఈగా గెలిచిన తరువాత బండి సంజయ్ ఎప్పుడైనా మీకు కనిపించాడా అంటూ ప్రజలను అడిగారు. భూ కబ్జాదారుడు .. 30కి పైగా కేసులతో, బైండోవర్ చేసిన వ్యక్తికి కాంగ్రెస్ టికెట్ ఇచ్చిందని విమర్శించారు. ఆయన ఎన్నికల్లో పోటీ చేస్తాడా, లేక కోర్టుల చుట్టూ తిరుగుతాడా ఆయనకే తెలియాలన్నారు. పచ్చని తెలంగాణను దొంగల చేతిల్లో పెట్టొద్దన్నారు. ఢిల్లీ పార్టీలకు అధికారం కట్టబెడితే, కాంగ్రెస్, బీజేపీలు ఒక్కటై తెలంగాణను దోచుకుంటాయన్నారు. పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

# బెటాలియన్ తనీఖి చేసిన డిఐజి యమ్.యస్ సిద్ధిఖీ

మొదటి పేజీ తురువాయి..

వివారలు తెలుసుకున్నారు. బెటాలియంకు సంబంధించి యూనిట్ హస్పిటల్ మోటర్ ట్రాన్స్‌పోర్ట్ బెటాలియం వెల్ఫేర్ ఆఫీస్ క్వార్టర్ మాస్టర్ ఆఫీస్ వింగ్‌లు,రికార్డులను తనీఖి చేశారు. సిబ్బందికి పలు సూచనాలు తెలిపారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన గాడ్ రూములను ప్రారంబించి కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు.పరిపాలన భవనాన్ని,బెల్ ఆఫ్ భవనం నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ జయప్రకాష్ నారాయణ, పార్థసారథి, ఆడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శైలజ తదితరులు పాల్గొన్నారు.



# భర్త హత్య కేసులో... భార్య, కూతురు అరెస్ట్...

**- సిరిసిల్ల పట్టణ సిఐ ఉపేందర్**

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 07, ప్రభాతవార్త :



జల్సాలకు అలవాటు పడి డబ్బులు విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ హత్యకు గురైన సంఘటనలో మృతుని భార్య, కూతురును అరెస్ట్ చేసినట్లు సిరిసిల్ల పట్టణ సిఐ ఉపేందర్ వెల్లడించారు. సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ ఉపేందర్ మాట్లాడుతూ పట్టణంలోని శివనగర్‌కు చెందిన లేచర్ల ప్రకాష్ రావు అనే వ్యక్తి హత్య కేసులో అతని భార్య లేచర్ల స్వప్న (39) కూతురు ఉషాశ్రీలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ప్రతినిత్యం ప్రకాష్‌రావు భార్య, కూతురును ఇష్టం వచ్చినట్లు కొడుతూ, భూతులు తిట్టేవాడని ఇది భరించలేక భార్య, కూతురు కలిసి పథకం ప్రకారం ఈ నెల 1న హత్య చేశారని తెలిపారు. ప్రకాష్‌రావు పడుకున్న తరువాత అర్ధరాత్రి సమయంలో నిందితురాలు స్వప్న కూరగాయలు కోసే కత్తితో మెడపై దాడి చేయగా కూతురు ఉషాశ్రీ దిండుతో ముఖంపై దిండు పెట్టిందని తెలిపారు. ప్రకాష్ రావు చనిపోయిన తరువాత మృతున్ని గొడ్డలితో ముక్కలు చేయడానికి ప్రయత్నించగా అది సాధ్యం కాలేదని సిఐ వివరించారు. మరుసటి రోజున కొత్త కత్తిని తెచ్చి శవాన్ని ముక్కలు చేసేందుకు యత్నించినప్పటికి ఫలితం లేకపోయిందన్నారు. గడ్డపార, తట్ట సాయంతో ఇంటిలోనే గుంత తవ్వి పాతిపెడదామని ముందుగా తెప్పించుకున్న పెట్రోల్ పోసి శవాన్ని కాల్చగా శవం పూర్తిగా కాలిపోలేదన్నారు. దీంతో ఈ నెల 3న స్వప్న తన తమ్మున్ని పిలిపించుకుని విషయం చెప్పి తన తమ్మునితో మళ్లీ పెట్రోల్ తెప్పించి శవాన్ని కాల్చి బూడిద పడేయాలని అనుకున్నప్పటికి అది కూడ సాధ్యం కాలేదని సిఐ ఉపేందర్ తెలిపారు. దీంతో 4న తెల్లవారుజామున స్వప్న తన బాబాయిని పిలిపించుకుని విషయం అంత చెప్పగా అతను మృతుడు నిద్రలో చనిపోయాడని అందరికి చెప్పి దహన సంస్కారాలు చేద్దామని చెప్పగానే ఈ విషయం కొంతమంది బంధువులకు చెప్పి నలుగురు వ్యక్తులు కలిసి వైకుంఠధామంలో దహనం చేశారని తెలిపారు. హుటాహుటిన బంధువులు ఎవరు రాకున్న దహనం చేశారనే అనుమానంతో మున్సిపల్ ఎస్ఐ పిర్యాదు చేశారు. దీంతో సిఐ ఉపేందర్ ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసి భార్య, కూతురును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అరెస్ట్ చేసిన సమయంలో నిందితుల నుంచి ఒక కత్తి, గొడ్డలి, పెద్దకత్తి, పెట్రోల్ క్యాన్లు, గడ్డపార, తట్ట తదితర వాటని స్వాధీనం చేసుకున్నట్లు ఉపేందర్ తెలిపారు. అలాగే ఈ కేసులో నిందితులకు సహకరించిన ఇద్దరు పరారీలో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో క్రైం కానిస్టేబుల్ శ్రీనివాస్, శ్రీకాంత్, అరుణ, పద్మ, గోపాల్‌లు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వలసల పర్వం

ఎలిగేడు, ప్రభాతవార్త :

సుల్తానాబాద్, సాంబయ్యపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు గంగాడి హనుమంత రెడ్డి (ఉపసర్పంచ్), దాశెట్టి శ్రీనివాస్‌రెడ్డి(వార్డ్ సభ్యులు), లంక దాసరి నరోత్తం(వార్డ్ సభ్యులు), కవ్వంపల్లి పుష్పశంకర్ (వార్డ్ సభ్యులు), గుండి కందుల భాగ్యలక్ష్మి-సంపత్‌రెడ్డి (వార్డ్ సభ్యులు), బాషవేని అంజనేయులు (వార్డ్ సభ్యులు)రెంటాల లక్ష్మీ-ఇంద్రసేనరెడ్డి(వార్డ్ సభ్యులు), కొమ్మిడి దేవేందర్‌రెడ్డి లతో పాటు పెద్దపల్లి మండలం, తుర్కల మద్దికుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కత్తెర్ల చంద్రయ్య, వేల్పుల రాజేశం, కత్తెర్ల బక్కయ్య, ఆవుల బాలరాజు, అట్లూరాయ మల్లు, వేల్పుల మల్లేశం, వేల్పుల రవి, మెండె వెంకటేష్, ఐలయ్య వారితో పాటు పలువురు. కాల్వశ్రీరాంపూర్ మండలం మంగపేట గ్రామానికి చెందని బిజెపి పార్టీల నాయకుడు రంగం రాంప్రసాద్(మండల అధికార ప్రతినిధి), గుర్రం శ్రీనివాస్ (మంగపేట బూత్ అధ్యక్షులు), కొండేటి కొటేశ్వర్(వార్డ్ సభ్యులు), ములుకుంట్ల రాజ్‌కుమార్(వార్డ్ సభ్యులు)కొమ్ము గణేష్ (వార్డ్ సభ్యులు), దొడ్ల ప్రశాంత్, దొడ్ల సంపత్, దొడ్ల మహేందర్, గుర్రం ప్రశాంత్, గుర్రం రజనీకాంత్, తిరుమల శ్రీనివాస్ లతో పాటు పలువురు పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే టిపిసిసి ఉపాధ్యక్షులు, చింతకుంట విజయరమణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికి



ఈ నెల 30న జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం సాధ్యం

**- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

శంకరపట్నం, ప్రభాత వార్త:



కాంగ్రెస్ పార్టీతోనే బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అభివృద్ధి చేయడం సాధ్యం అని మానకొండూరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఎరడపల్లి, అర్కండ్ల, ముత్తారం, కేశవపట్నం గ్రామాల్లో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించి రోడ్డు షోలు నిర్వహించారు. ముత్తారం గ్రామంలో గన్నేరువరం మండలం నుండి వచ్చిన వివిధ గ్రామాల కార్యకర్తలు సుమారు 100 మంది కార్యకర్తలు వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... రైతులకు విద్యుత్ భారం కావద్దని వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉచిత విద్యుత్ ప్రవేశపెట్టారని, పరిశ్రమలకు కరెంటు కోత పెట్టి వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందజేశామని అన్నారు. రసమయి బాలకిషన్ ఈ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులను చేపట్టలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని, ఉద్యోగాల భర్తీ కొరకు ప్రతి సంవత్సరం క్యాలెండర్ విడుదల చేస్తామని తెలిపారు. మహిళలకు నెలకు రూ. 2500 పెన్షన్ ఇస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజల మధ్యలో ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఈనెల 30న కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని వేడుకున్నారు. కవ్వంపల్లి సత్యనారాయణ సతీమణి డాక్టర్ అనురాధ మాట్లాడుతూ... గత 14 సంవత్సరాల నుండి మేము రాజకీయంలో ఉండి రెండుసార్లు ఓటమి చూశామని, అయినా ప్రజల మధ్యలోనే ఉండి ప్రజలకు సేవలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 1200 ఉన్న గ్యాస్ సిలిండర్ 500లకే అందిస్తుందని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ప్రజలకు ఎలాంటి వైద్య సదుపాయాలైన మా నుండి తప్పక అందుతుందన్నారు. మాజీ జడ్‌పిటిసి బ్రతికి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... గత 25 సంవత్సరముల నుండి కవ్వంపల్లి దంపతులు నియోజకవర్గంలో వైద్య సేవలు అందిస్తున్నారని మీకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి చేస్తారన్నారు. మీరు తప్పకుండా చేతి గుర్తుకు ఓటు వేసి కవ్వంపల్లి గెలిపిస్తారని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనురాధ, మాజీ జడ్‌పిటిసి శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బసవయ్య, నాయకులు కల్లెపల్లి రాజయ్య, గట్టు తిరుపతి జనగం శ్రీనివాస్ గౌడ్, జనగాం రాజయ్య గౌడ్, దుర్గపు తిరుపతి, కీసర వెంకటేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాతను మళ్లీ గెలిపించండి

**- ఎంపీపీ నూనెటి సంపత్‌యాదవ్**

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



గత తొమ్మిది సంవత్సరాలుగా పెద్దపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిని మళ్లీ గెలిపించాలన్నారు. మంగళవారం జరిగిన సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభకు తరలివెళ్తున్న కార్యకర్తలకు జెండా ఊపారు అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి గెలుపు మరోసారి ఖాయమైందని మంగళవారం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు మండలంలోని ఆయా గ్రామాల నుండి సుమారు 7 వేల మందిని తరలించినట్లు ఆయన తెలిపారు. దాసరి మనోహర్‌రెడ్డిపై ప్రజలు స్వచ్ఛందంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాద సభకు అభిమానంతో వేలాదిగా తరలివచ్చారని కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇస్తున్నారన్నారు. భారీగా జన సమీకరణ చేసిన మండల నాయకులు అందరికీ ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## మరోసారి దాసరి గెలుపు కాయం

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :

అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి గెలుపు మరోసారి ఖాయమైందని కాల్వశ్రీరాంపూర్ ఎంపిపి నూనెటి సంపత్ యాదవ్ అన్నారు. మంగళవారం పెద్దపల్లిలో నిర్వహించే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు మండలంలోని ఆయా గ్రామాల నుండి సుమారు 8 వేల మందిని తరలించినట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి సభకు తరలివెళ్లే వాహనాలకు జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛందంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిపై అభిమానంతో వేలాదిగా తరలివచ్చారని కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇస్తున్నారన్నారు. భారీగా జనసమీకరణ చేసిన మండల నాయకులు అందరికీ ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటింటా ప్రచారం నిర్వహించిన జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి

శంకరపట్నం, ప్రభాత వార్త:

శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు గ్రామంలో సోమవారం బిజెపి పార్టీ అభ్యర్థి ఆరెపల్లి మోహన్ మద్దతుగా ఇంటి ఇంటికి ప్రచారం జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి ఇంటింటికి వెళ్ళి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న అభివృద్ధి పథకాలను వివరించి పువ్వు గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, బిజెపి మండల ఉపాధ్యక్షులు సుధగోని శ్రీనివాస్ గౌడ్, జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు ఇంద్రసేనా రెడ్డి, వార్డు సభ్యులు మాడ చొక్కారెడ్డి, బూత్ అధ్యక్షులు పైడిపల్లి సదానందం, రామగిరి సంపత్, కొరెం ఆదిరెడ్డి, బిజెవైఎం మండల ఉపాధ్యక్షులు నూనె కొండల్ రెడ్డి, ఓబిసి మోర్చా మండల ఉపాధ్యక్షులు మద్ది సంతోష్, గొల్లపల్లి శ్రీనివాస్, అంబాల సురేష్, కోడూరి నరేష్, మోరె సమ్మయ్య, కత్తరమల్ల సంజీవ్, మడుగుల వెంకట్ రెడ్డి, కృదరి, కుమారస్వామి, బోడ అనిల్, హరి, ప్రీతం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కెటిఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

**- మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్ రెడ్డి**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం అంకిరెడ్డిపల్లి గ్రామంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్ రెడ్డి, స్థానిక బిఆర్ఎస్ నేతలు గడప గడపకు తిరుగుతూ కెటిఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కెటిఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించి, బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముచ్చంతుల గోపాల్ రెడ్డి, ముత్యం రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవ విగ్రహాల్లా శిలాఫలకాలు.. షోపుటప్ ఎమ్మెల్యే రసమయి

**-మానకొండూర్ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి ఆరేపల్లి మోహన్**

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలంఅల్గునూర్ శివారు లోని చేపల కాలనీలో 30 మంది లబ్దిదారుల కోసం ఇండ్లు 21 జూన్ 2018 లో శిలాఫలకం వేసి దాదాపు ఐదెండ్లు గడుస్తున్నాయి గానీ ఇంకా అట్టి ఇండ్ల నిర్మాణం పరిస్దితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడి లాగానే ఇందని మానకొండూర్ అసెంబ్లీ బీజేపీ అభ్యర్ధి ఆరేపల్లి మోహాన్ ఆరోపించారు.బీజేపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం అల్గునూర్ ,మహాత్మనగర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరెపల్లి మాట్లాడుతూ అల్గునూర్ గ్రామం కార్పోరేషన్ లో కలిసినప్పటికి అభివృద్దిలో చాలా వెనకబడి ఉందని అన్నారు. చేపల కాలనీ కి సంబందించిన ప్రజలకు డబుల్ బెడ్రూమ్ లు ఇస్తామని గతంలో వారికున్నటువంటి గుడిసెలను కూలదోయించిన వ్యక్తి రసమయి అని అన్నారు.గతంలో ఉన్నటువంటి నివాసాలను తొలగించ డంతో కొత్త ఇండ్లు ఇస్తారని ఆశతో సొంతంగా ఇండ్లు కట్టుకోలేక ,చలికి,ఎండలకు, వర్షాలకు చేపల కాలనీ వాసులు ఇబ్బందిపడు తున్నారని అన్నారు.చాలా గ్రామాల్లో అభివృద్ది పనుల పేరుతో వేసిన శిలాఫలకాలు ఉత్సవ విగ్రహాల్లా ఉన్నాయని ఆరేపల్లి విమర్శలు చేశారు. అల్గునూర్ లోని పలు వీధుల్లో మురికి కాలువల సమస్యలు తీవ్రతరంగా ఉందని ఎన్నిసార్లు ఎమ్మెల్యే దృష్తికి తీసుకవెల్లిన పట్టించుకోవడం లేదని కొందరు మహిళలు తనకు తెలిపినట్లు పేర్కొన్నారు. మహాత్మానగర్ లోని ఎస్ఆర్ఎస్పీ స్దలాల్లో కొన్నేళ్ళుగా స్దిరనివాసం ఏర్పాటు చేసుకోని ఉన్న వారి గురించి కూడా స్దానిక ఎమ్మెల్యే శాశ్వత పరిష్కారం దిశగా ఎందుకు ఆలోచన చేయలేదని అడిగారు,రాబోయే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్దిగా తనను గెలిపిస్తే ప్రజలెదుర్కోంటున్న సమస్యల పట్ల ప్రభుత్వం పరంగా సహాయం చేస్తానని అన్నారు.రసమయి కేవలం షోపుటప్ ఎమ్మెల్యేగా తయారయ్యాడని ఎద్దేవా చేశారు.బుధవారం మానకొండూర్ యంఆర్వో కార్యాలయంలో ఉదయం 10 గంటలకు జరిగే నామీనేషన్ కార్యక్రమానికి బిజేపి జాతీయ ప్రధాన కార్యదర్శి,కరీంనగర్ అసెంబ్లీ అభ్యర్ది బండి సంజయ్ కుమార్ వస్తున్నారని తెలిపారు. పార్టీ శ్రేణులు,మహిళలు ,యువకులు,అబిమానులు పెద్దఎత్తున తరలివచ్చి తనకు మద్దతు తెలిపాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మాజీ జడ్పిటీసీ ఎడ్ల జోగిరెడ్డి,జిల్లా ఈసీ మెంబర్ చింతం శ్రీనివాస్,మండల ప్రదాన కార్యదర్శికిన్నెర అనిల్,ఉపాద్యక్షులు పబ్బ తిరుపతి, బోనాల వెంకటేశ్, ఎల్కపల్లి స్వామీ, రామిడి మహెందర్ రెడ్డి,ఆవుల వేణు యాదవ్ తదితరులు పాల్గోన్నారు.

# బహుజనుల పాలన రావాలి

**-పలువురి బీఎస్పీ పార్టీలో చేరిక**
**-వేములవాడ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యరి గోలి మోహన్**

కోనరావుపేట,ప్రభాతవార్త



తెలంగాణలో బహుజనుల పాలన వస్తేనే అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయని వేములవాడ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి గోలి మోహన్ అన్నారు.మంగళవారం కోనరావుపేట మండలం మరిమడ్ల, వెంక ట్రావుపేట గ్రా మాల నుంచి బహుజన సమా జ్ పార్టీలోకి వంద మంది వరకు పార్టీలో చేరగా, వారికి వేములవాడ నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థి గోలి మోహన్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ యువత గ్రామాల్లో ఉండవద్దనీ, ఉద్యోగాలు చేస్తూ పట్టణాల్లో ఉండాల న్నారు. ఎన్నికల సమయంలోనే నేరవేరని హామీలను ఇస్తూ, ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. అందుకే బహుజనులకే అధికారం వస్తే, మన పాలన మనమే చేసుకుంటూ అందరం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండలాధ్యక్షుడు కుమ్మరి దేవదాస్, నాయకులు దొబ్బల నరేష్, భీమా శంకర్, మధుకర్, విజయ్,కిషోర్,శేఖర్, వేణు, ఉదయ్,రమేష్,శంకర్,నారాయణ, బాబు, మహేందర్,అనిల్, గోవర్ధన్,నర్స య్య,విశాల్లు ఉన్నారు.

# దేవాదాయ శాఖ పరిధిలోకి శ్రీసాయిరామ ఆలయం

**-శ్రీసాయిబాబా ఆలయ ఈవోగా అనూష**

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీసాయిరామ ఆలయ కార్యనిర్వాహణ అధికారిగా వడ్లూరి అనూషకు బాధ్యతలు అప్పగిస్తూ దేవాదాయ-ధర్మాదాయ శాఖ హైదరాబాద్ వారు ఈ నెల 6 సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం మధ్యాహ్నం ఈఓగా బాధ్యతలు చేపట్టిన అనూష మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం నేటి నుండి శ్రీసాయిరామ ఆలయం దేవాదాయ- ధర్మా దాయ శాఖ పరిధిలోకి వస్తుందన్నారు.జగిత్యాల రూరల్ మండలంలోని పెంబట్ల కోనాపూర్ శ్రీదుబ్బరాజేశ్వరస్వామి ఆలయ ఈఓగా పనిచేస్తున్న అనూషకు పట్టణంలోని శ్రీసాయిరామ ఆలయం ఈవోగా నియమిస్తూ అద నపు బాధ్యతలు అప్పగించారు. జగిత్యాల డివిజన్ ఇన్స్ పెక్టర్ రంగు రవికిషన్, కార్యనిర్వాహణాధికారులు వేణుగోపాల్, విక్రమ్, పలు ఆలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# 5వ రోజు ఒక నామినేషన్ దాఖలు

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో మంగళవారం ఒక నామినేషన్ దాఖ లు అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజేశ్వర్ తెలిపారు. స్వతంత్ర్య అభ్యర్థిగా మల్లాపూర్ మండలంలోని రాఘవపేట్ గ్రామానికి చెందిన ఆరె రాజేందర్ నామినేషన్ దాఖలు చేశారు. ఇప్పటికే రాజేందర్ సోమవారం ఒక నామినేషన్ వేయగా, మంగళవారం మరో నామినేషన్ వేశారు. ఆర్డీఓ కార్యాలయం వద్ద వంద మీటర్లలోపు 144సెక్షన్ అమలులో ఉందని, నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు 4గురు వ్యక్తులు మాత్రమే అనుమతించబడుతుందన్నారు.

# మండలంలో కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

ఎలిగేడు,ప్రభాతవార్త :



మంగళవారం ఎలిగేడు మండలంలో కాంగ్రెస్ పార్టీ సిక్స్ గ్యారెంటీస్ ప్రచారంలో భాగంగా ప్రతి గడపగడపకు తిరుగుతూ విజయరమణారావు గెలుపు కోసం సిక్స్ గ్యారెంటీ కార్డ్స్ ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే గృహలక్ష్మి రైతు భరోసా చేయూత యువవికాసం ఇందిరమ్మ ఇండ్లు నిరుద్గోయ భృతి రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇంకా ఎన్నో గొప్ప కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రజలకు వివరిస్తూ గడపగడపకు ప్రచారం చేస్తూ విజ్జన్న గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతి ఒక్క ఓటు విజ్జన్న కే అత్యధిక మెజారిటీ మన ఎలిగేడు మండలం నుంచి ఇవ్వాలని కోరుతూ సమరాహేశ్వర్ రెడ్డి,మండల పార్టీ ప్రెసిడెంట్ సర్పంచ్ సింధుజ,ఉపసర్పంచ్ వెంకన్న,వైస్ ఎంపిపి బుర్ర వీరస్వామిగౌడ్,ఎలిగేడు గ్రామశాఖ అధ్యక్షులు రామచంద్రరెడ్డి,సుల్తాన్పూర్ సర్పంచ్ వెంకటేశ్వరరావు,కొండా తిరుపతిగౌడ్,మాజీ ఎంపిటిసి సత్తన్న,వార్డ్ నెంబర్ సతీష్,రంగు శ్రీను,న్యాతరి సంపతి,భూమయ్య, మంగళి వెంకన్న,శ్రీకాంత్,ఇంకా చాలామంది కార్యకర్తలు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# కోరుట్ల వార్త



# సంజయ్ గెలుపు కోసం 31 వార్డులో ప్రచారం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని 31వ వార్డులో కోరుట్ల బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్కుమార్ను గెలుపించాలని కోరుతూ సంజయ్కుమార్ భార్య కల్వకుంట్ల దీప్తి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కళ్ల ముందు కనిపిస్తుందని, ఈ ఎన్నికల్లో తన భర్తను సంజయ్ను గెలుపిస్తే కోరుట్ల నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తారన్నారు. ముఖ్యంగా మహిళ సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు తిరిగి అందాలంటే బీఆర్ఎస్ను అధికారంలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య, వైస్ ఎంపీపీ చీటి స్వరూప, కోఆప్షన్ సభ్యురాలు రెంజర్ల కళ్యాణి, నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# 23, 25వ వార్డులో బీజేపీ ప్రచారం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని వివరిస్తూ భారతదేశ ప్రధాని నరేంద్రమోదీ, కోరుట్ల నియోజకవర్గ బీజేపీ ఎమె మ్మెల్యే అభ్యర్థి, ఎంపీ ధర్మపురి అరవింద్ నాయకత్వాన్ని కమలం పువ్వు గుర్తు ఓటు వేసి గెలుపించాలని కోరారు. 25వ వార్డులోని బూత్ నెంబర్ 168, 169, 23వ వార్డులోని 155, 156బూత్ నెంబర్లలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శక్తి కేంద్రం ఇంచార్జ్, బీజేవైయం పట్టణాధ్యక్షుడు కలాల సాయిచంద్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇంచార్జ్ యాదగిరి బాబు, పట్టణాధ్యక్షుడు టివి.శేఖర్, మాజీ మున్సిపల చైర్మెన్ శీలం వేణుగోపాల్, పీసరి నర్స య్య, తిరుమలవాసు, ఆకుల రంజిత్, నర్స య్య, రంజిత్రావు,ఆనంద్, శ్యామ్, ఓ ంప్రకాష్, అజయ్, సంతోష్, ఉదయ్, రుద్ర విఘ్నేష్, వెంకటేష్, అమ్ము, మహేష్, అరుణ్, తేజ, కిశోర్, నవీన్, రమణ, బీజేపీ, బీజేవైయం కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొగిలిపాలెంలో మెడికల్ క్యాంపు

తిమ్మాపూర్ ప్రభాత వార్త:



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా శాఖ ఆద్వర్యంలో మండలం లోని మొగిలిపాలెం గ్రామంలో మంగళవారం క్యాన్సర్ డే సందర్భంగా వృద్దులకు త్ర్యేక మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఈ క్యాం పులో సుమారు 100 మంది వృద్దులకు ఉచితంగా బీపీ షుగర్ టెస్టు చేసి మందులు అందజేశారు. ఈ జిల్లా శాఖ చైర్మన్ పి.కేశవరెడ్డి,సెక్రటరి ఊట్కూరీ రాదాకృష్ణ రెడ్డి,మెడికల్ ఆఫీసర్,డా.ఎంఎల్ఎన్ రెడ్డి, పి.శ్రీహరి,మొగిలిపాలెం మెడికల్ ఆపీసర్ డా.పుల్లారావు,సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# రైతు సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

## రైతుల పట్ల బిజెపిది ద్వంద్వ వైఖరి

## 75 లక్షల మంది రైతులకు రైతుబంధు ఇస్తున్నాం

## రైతుబంధును కాపీ కొట్టిన కేంద్రం 30 లక్షల మందికి కూడా ఇస్తలేదు

## అనంతారం వద్ద బ్రిడ్జి నిర్మిస్తాం

## జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతుల పట్ల ద్వంద్వ వైఖరి అవలంభిస్తుందని,రాష్ట్రంలో సిఎం కెసిఆర్ 75 లక్షల మంది రైతులకు రైతు బంధు కింద పంట పెట్టుబడి సాయం అందిస్తుంటే,మన రైతు బంధు పథకాన్ని కాపీ కొట్టిన మోదీ రాష్ట్రంలో 30 లక్షల మంది రైతులకు కూడా ఇవ్వడంలేదని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల రూరల్ మండలం అనంతారం గ్రామంలో అనంతారం,గుట్రాజ్‌పల్లి గ్రామంలోని బిజెపి,కాంగ్రెస్ పార్టీలకు చెందిన వంద మంది యువకులు,మహిళలు బిఆర్ఎస్ మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు.బిఆర్ఎస్‌లో చేరిన వీరికి ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ అనంతారం గ్రామం మీదుగా వెళ్తున్న జాతీయ రహదారిపై ఉన్న అనంతారం గ్రామం వద్దఉన్నలో లెవల్ బ్రిడ్జి వల్ల ప్రతి వర్షాకాలంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, కళ్యాణలక్ష్మి షాది ముబారక్ పథకాలతో పేదింటి ఆడబిడ్డల ఇండ్లలో నవ్వులు పూస్తున్నాయని, సిఎం కెసిఆర్ ఆద్వర్యంలో పెన్షన్ రాని ఇల్లులేదన్నారు. వచ్చే ప్రభుత్వంలో ప్రతి పేదకు రూ.5 లక్షల ఉచిత భీమాను అందిస్తామని,ప్రతి మహిళకు రూ.3 వేల పెన్షన్‌ను అందిస్తామన్నారు. గడిచిన ఐదేండ్లు అవినీతి రహితంగా సేవచేశానని,మరోసారి అవకాశం ఇస్తే సమస్యల్ని తీర్చి మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం, ఉపసర్పంచ్ మహేష్, శ్రీపాల్, సురేందర్, నాగరాజు, గంగన్న, శ్రీనివాస్, తిరుపతి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





జగిత్యాల వార్త

# బిసి యునైటెడ్ ఫ్రంట్ అభ్యర్థిగా బొల్లం సతీష్ కుమార్

## జగిత్యాల అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

బిసి యునైటెడ్ ఫ్రంట్ అభ్యర్థిగా బొల్లం సతీష్ కుమార్ బుధవారం జగిత్యాల అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.జాతీయ అధ్యక్షులు పాలోజి రామకృష్ణ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులుగా వ్యవహరిస్తున్న బొల్లం సతీష్‌కుమార్ జగిత్యాల రిటర్నింగ్ కార్యాలయంలో బిసి యునైటెడ్ ఫ్రంట్ అభ్యర్థిగా జగిత్యాల అసెంబ్లీ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు.జాతీయ,రాష్ట్రస్థాయిలో బిసిలకు జరుగుతున్న అన్యాయాలను వెలుగెత్తి చేపట్టడానికే బిసి యునైటెడ్ ఫ్రంట్ పార్టీ ఆధ్వర్యంలో నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు సతీష్‌కుమార్ వెల్లడించారు.ఉత్సాహవంతులైన వారు తెలంగాణలోని అన్ని నియోజకవర్గ స్థానాల్లో బిసి యునైటెడ్ ఫ్రంట్ అభ్యర్థులుగా పోటీ చేయడానికి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

# నలుగురికి జైలు శిక్ష

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

జగిత్యాల రూరల్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన కొక్కుల గణేష్ అనునతనిపై 30.04.2016 రోజున గర్వందుల నగేష్‌గౌడ్,శ్రీనివాస్ గౌడ్,మహేష్‌గౌడ్,సంకీర్తన్ అనువారు బీరు సీసాలతో తల వెనుక బాగాన కొట్టి పల్సర్ బైక్‌ను డ్యామేజ్ చేసిన విషయంలో ఎస్సై అరిఫ్ అలీఖాన్ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా,ఇట్టి కేసులో ఎపిపి మురళీధర్‌రావు,కోర్టు కానిస్టేబుల్ గుండ హరిప్రసాద్‌లు కోర్టులో సాక్ష్యులను ప్రవేశపెట్టిన అనంతరం సాక్షాదారాలను పరిశీలించిన పిడిఎం కోర్టు మెజిస్ట్రేట్ శ్రీనిజ కోహిర్కర్,పై నలుగురు నిందితులకు ఆరు నెలల జైలు శిక్ష,ఒక్కొక్కరికి 1300 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారని జగిత్యాల రూరల్ ఎస్సై సధాకర్ తెలిపారు.

# బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి దళిత మోర్చా జిల్లా

## అధ్యక్షుడు లక్ష్మినారాయణ సిద్దాంతి

## గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన

## జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జగిత్యాల పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు లక్ష్మినారాయణ సిద్దాంతి,తక్కలపల్లి గ్రామ పంచాయతీ ఆరో వార్డు మెంబర్,బిజెపి మండల కార్యదర్శి వెంకటేష్,బాలపల్లి అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు మెడపట్ల మల్లేష్,బిజెపి నాయకులు గుంటి రమేష్‌లు సిఎం కెసిఆర్ ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు,దళిత వర్గ అభివృద్ధికి చేస్తున్న కృషికి ఆకర్షితులై మోతె రోడ్డులోని పార్టీ కార్యాలయంలో మంగళవారం టిఆర్ఎస్‌వో చేరారు.వీరికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్,గులాభి కుండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.జగిత్యాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్,ముస్లిం కమిటీ మాజీ చైర్మన్ యూసఫ్,ఆజాద్ టిఆర్ఎస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్,నాయకులు బాలె శంకర్, ఆనంద్‌రావు, మ్యాకల పవన్,తాజోద్దిన్,హనుమాన్‌రెడ్డి,గుంటి రవి,మహేష్,రమణరెడ్డి,నక్క గంగాధర్,ప్రవీణ్‌రావు,రౌట్ల రాజేష్,బొల్లె గంగాధర్,దూడ రమేష్,మహేష్,దుబ్బ శ్రీను,సల్మాన్,యాదగిరి అమీర్,షారు,రవికుమార్,క్రాంతి,డాన్ శ్రీను,తదితరులు పాల్గొన్నారు.



# గొడిసెలపేట్‌లో బిఆర్ఎస్ అధిక మెజార్టీతో గెలవాలి

## ఈశ్వర్ అన్నను అధిక మెజార్టీతో గెలవాలని ఎస్సీ కాలనీలో ప్రచారం



**ఎండపల్లి,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గొడిసెలపేట గ్రామంలోని ఎస్సీ కాలనీలో మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ ఆద్వర్యంలో ధర్మపురి నియోజకవర్గ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ భారీ మెజార్టీతో గెలిపించాలని కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ చొప్పదండి బుచ్చిలింగం,గౌరి చిరంజీవి,గంధ రవి,ముంజ మొగిలి,ప్రభంజన్ పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ధర్మపురి,ప్రభాతవార్త :**

డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ధర్మపురి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిసిఎంఎస్ మేనేజర్ వెంకటేశ్వర రావు మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని వరి కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు.ఏ గ్రేడ్ వారి ధాన్యానికి రూ.2223,సాధారణ రకం వరి ధాన్యానికి రూ.2183 పొందవచ్చుని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి మైలారపు భూమన్న,సిబ్బంది,రైతులు,పాల్గొన్నారు.



# 8న సీనియర్ బేస్ బాల్ క్రీడాకారుల ఎంపిక

## బేస్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



తెలంగాణ బేస్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ బేస్ బాల్ ఆటలో ఎంపికలు జరుగుతున్నాయని అర్హులైన క్రీడాకారులు ధరఖాస్తు చేసుకోవాలని బేస్‌బాల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు దప్ప తిరుపతి కోరారు.మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈనెల 9న మెదక్ జిల్లా మనోహరాబాద్‌లో సీనియర్ బేస్‌బాల్ క్రీడాకారులను ఎంపిక చేయనున్నామన్నారు.ఈనెల 8న జగిత్యాలలోని వివేకానంద మినీ స్టేడియంలో ఉదయం 9 గంటల నుంచి ఎంపిక కోసం ఏర్పాట్లు చేశామని క్రీడాకారులు వారి ఆధార్ కార్డు తీసుకొని రావాలని జిల్లా అధ్యక్షులు దప్ప తిరుపతి కోరారు.ఆయన వెంట ఆ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహేష్,సీనియర్ క్రీడాకారులు,పిఈటిలు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వచ్చిన హామీలను నెరవేరుస్తాం

## కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్

**ధర్మపురి,ప్రభాతవార్త :**



త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్‌పార్టీ గెలిచిన వెంటనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్ అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్‌పార్టీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అనర్హులైన బారాసా నాయకులకే అందిస్తున్నారని ఆరోపించారు.అనంతరం గ్రామంలో పలు వీధుల్లో ఇంటింటికి తిరుగుతూ తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న 21 రోజుల నుంచి ఆదాయం కోటి 55లక్షల 427

**వేములవాడ, ప్రభాతవార్త.**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి 21 రోజుల నుంచి ఆదాయం కోటి 55లక్షల 427 రూపాయల నగదు, 258.5 గ్రాముల బంగారం, 13.6 కిలోల వెండి సమకూరిందని ఆలయ యువ కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఆలయ ఓపెన్ స్లాబ్‌లో జరిగిన హుండీ లెక్కింపులో దేవస్థానం సిబ్బందితోపాటు వల స్వచ్ఛంద సమితి సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ప్రచారంలో పాత దాంరాజ్‌పల్లి జోరు



మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలంలోని పాతదాంరాజ్‌పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ మైదాసు శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ మైదాసు శ్రీనివాస్, బిఆర్ఎస్ గ్రామశాఖ అద్యక్షుడు సుతారి రాజేంధర్‌ల ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇప్పటి వరకు గ్రామంలో గడపగడపకు తిరుగుతూ ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధిని తెలియజేస్తూ గ్రామంలో సుమారు 9కోట్ల 70లక్షల 43వేల రూపాయల అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ గ్రామప్రజలు జరిగిన అభివృద్ధిని గుర్తించి బిఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని రైతు సంక్షేమ ప్రభుత్వమని అన్ని వర్గాలకు అండగా నిలబడే ప్రభుత్వమని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి, ఎంపిటిసి క్యాతం సుజాత నరేష్‌రెడ్డి, మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, సొసైటీ ఛైర్మెన్ వెంకట నర్సారెడ్డి, ఎఎంసి ఛైర్మెన్ కుదుర్క నర్సయ్య, వైస్‌ఛైర్మెన్ శరత్‌గౌడ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొమ్ముల జీవన్, జాగృతి జిల్లా నాయకుడు గోనవేని మల్లేస్ యాదవ్, వైస్ ఎంపిపి గౌరు నాగేష్, నల్ల రాజన్న, క్యాతం జీవన్‌రెడ్డి, సర్పంచ్‌లు బద్దం సరిత, కమలాకర్‌రెడ్డి, దండి గంగురాజన్న, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతో ఇబ్బంది పడుతున్న ప్రజలు



మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని 7వ వార్డులో సిసి రోడ్డు వేయడానికి రోడ్డును చదును చేసి సిసి రోడ్డు నిర్మాణానికి రోడ్డుపై ఉన్న మట్టిని తొలగించిన కాంట్రాక్టర్ అందులో భాగంగా ఇంటి యాజమాని మిషన్ భగీరథ నల్ల కనెక్షన్‌లు గతంలో తీసుకున్నారు. రోడ్డు చదును చేయడం వల్ల మిషన్ భగీరథకు సంబంధించిన పైప్‌లైన్ పాడవడంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. సంబంధితాధికారులు మరమ్మత్తులు తక్షణమే చేపట్టిఇంటి యాజమానులకు యాధావిధిగా పైప్‌లైన్ అమర్చాలని కోరుచున్నారు. మున్సిపల్ అధికారులు సత్వరమే స ్పందించి రోడ్లపై నీరు రాకుండా చూడాలని ప్రజల ఇబ్బందులు తొలగించాలని వార్డు సభ్యులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ సంక్షేమ పథకాలను వివరిస్తూ గడపగడపకు కాంగ్రెస్

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

పట్టణంలోని రేగుంట గ్రామంలో కా ంగ్రెస్ సంక్షేమ ఫథకాలపై, ఇచ్చిన హామీలను వివరిస్తూ కాంగ్రెస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు ఇంటింటికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి తిరుగుతూ ఎన్నికల ప్రచారంను మంగళవారం నిర్వహించారు. ఈ మేరకు జువ్వాడి మాట్లాడుతూ ప్రజలు ఆశీర్వదించి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కాంగ్రెస్ ఆధికారంలోకి వస్తే ఖచ్చితంగా ఇచ్చిన ఆరు హామీలను అమలు చేస్తామని వివరించారు. బిఆర్ఎస్ పాలనలో జరిగింది అంతా అవినీతే తప్ప అభివృద్ధి కాదని కాంగ్రెస్ పాలనలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని బిఆర్ఎస్ పాలనలో అంతా బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన వారికే తప్ప పేద, మధ్య తరగతి ప్రజలకు అందిందేమి లేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించి అభివృద్ధికి చిరునామాగా నిలిచిందని తెలిపారు. ఖచ్చితంగా కోరుట్ల నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే ప్రతి ఒక్కరు కాంగ్రెస్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### చింతలపేటలో...

మెట్‌పల్లి మండలంలోని చింతలపేట గ్రామంలో గ్రామస్థులతో కాంగ్రెస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు మంగళవారం సమావేశమై ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ మేరకు జువ్వాడి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఇచ్చిన 6 హామీలను అధికారంలోకి రాగానే అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి చూడగలమని బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి ఎక్కడ జరగలేదని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధిని గుర్తించండి....మరోమారు బిఆర్ఎస్‌కు ఓటేయండి

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి సరోజన



మెట్‌పల్లి - ప్రభాతవార్త :

కోరుట్ల ఎమ్మెల్యేగా కల్వకుంట్ల విద్యాసాగర్‌రావును నాలుగు సార్లు గెలిచి అభివృద్ధికి ఎళ్ళవేళలా కృషి చేశారాని మరోమారు బిఆర్ఎస్‌కు ఓటు వేసి కోరుట్ల ఎమ్మెల్యేగా తనయుడు డా.కల్వకుంట్ల సంజయ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి కల్వకుంట్ల సరోజన ఎన్నికల ప్రచారంలో తెలిపారు. మంగళవారం పట్టణంలోని 20వ వార్డులో తనయుడు, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌కు ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి సరోజన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మాదిరిగానే తనయుడు కోరుట్ల నియోజకవర్గంను మరింత అభివృద్ధి చేస్తారాని బిఆర్ఎస్‌కు ఓటు వేసి సంజయ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, కౌన్సిలర్లు ఉజగిరి లక్ష్మి శ్రీనివాస్, కొమొరెడ్డి జ్యోతి శ్రీనివాస్, ఎనుగందుల వనజ, మార్గం లక్ష్మి, హనుమండ్లు, అంగడి పురుషోత్తం, గజం లక్ష్మి రవి, వేముల ప్రభాకర్, ఒజ్జల శ్రీనివాస్, జరుపుల బారతి, సారది గౌడ్, రాజరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

## ఎంపి, ప్రస్తుత బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అర్వింద్ సమక్షంలో బిజెపిలో భారీ చేరికలు



మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని నరేంధర్‌రెడ్డి గార్డెన్స్‌లో ఎంపి, కోరుట్ల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అర్వింద్ సమక్షంలో గుంటుక సదాశివ్ ఆధ్వర్యంలో పలు పార్టీలకు చెందిన 200మంది నాయకులు, కార్యకర్తలు బిజెపి పార్టీలో సోమవారం రాత్రి సమయంలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎంపి అర్వింద్ కండువ కపి ్ప పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు సదాశివ్ మాట్లాడుతూ ప్రజల చూపు బిజెపి వైపు ఉందని బిఆర్ఎస్ పాలనలో అంతటా అవినీతి తప్ప అభివృద్ధే లేదని అందుకే పలువురు భారీ సంఖ్యలో బిజెపిలో చేరుతున్నారాని కేంద్రంలోనే కాకుండా తెలంగాణాలో కూడా రాబోయేది ఖచ్చితంగా బిజెపి ప్రభుత్వమేనని తెలిపారు. ప్రధాని మోడీ చేసిన అభివృద్ధిని చూసి భారీ సంఖ్యలో పలు పార్టీల నాయకులు, కార్కకర్తలు, ప్రజలు త్వరలోనే బిజెపిలో చేరనున్నారాని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఖచ్చితంగా ఎన్నికల్లో బిజెపి గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## బిజెపి మల్లాపూర్ మండల కన్వీనర్‌గా శ్రీనివాస్‌రెడ్డి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ మల్లాపూర్ మండల కన్వీనర్‌గా మండల కేంద్రానికి చెందిన గోపిడి శ్రీనివాస్‌రెడ్డిని నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ మంగళవారం నియమక ఉత్తర్వులను జారీ చేశారు. ఈమేరకు నూతనంగా నియమకమైన శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో బిజెపి గెలుపుకు తన వంతు కృషి చేస్తానని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి బిజెపి గెలుపుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త



## కోరుట్ల నియోజకవర్గ ప్రజలు కోరుకుంటుంది కాంగ్రెస్ పాలననే..

కార్యకర్తలు ఏకతాటిపై కష్టపడి కాంగ్రెస్ గెలపుకు కృషి చేయాలి

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు



మెట్‌పల్లి - ప్రభాతవార్త :

బిఆర్ఎస్ పాలనలో జరిగిదంతా అవినీతే తప్ప అభివృద్ధి కాదని కోరుట్ల నియోజకవర్గ ప్రజలు కోరుకుంటుంది కాంగ్రెస్ పాలననే అని ఈ 25రోజులు కాంగ్రెస్ కార్యకర్తలు ఏకతాటిపై కష్టపడి కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు తెలిపారు. మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు అధ్యక్షతన 26వార్డులలోని కాంగ్రెస్ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పార్టీ గెలుపుకు సంబంధించి పలు సూచనలను జువ్వాడికి తెలియజేశారు. అనంతరం జువ్వాడి మాట్లాడుతూ పట్టణంలోని 26వార్డుల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా సైనికులుగా కష్టపడి కాంగ్రెస్ సంక్షేమ పథకాలపై, ఇచ్చిన హామీలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు లభిస్తాయని తెలపాలని సూచించారు. ఈ ఎన్నికల్లో ఖచ్చితంగా కోరుట్ల నియోజకవర్గంలో కా ంగ్రెస్ జెండా ఎగురవేయాలని అలాగే రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ఆధికారంలోకి వచ్చేందుకు కృషి చేద్దామని తెలిపారు.

ప్రతి కార్యకర్తకు తాను వెన్నంటే ఉంటానని అందరితో కలుపుకుపోయి ఎవరికి ఏ సహాయ సహకారాలు కావాలన్న ముందుంటానని మీరందరూ కష్టపడి నా గెలుపుకు కృషి చేయాలని మీ కృషితో కోరుట్ల నియోజకవర్గంలో కా ంగ్రెస్ జెండా ఎగురవేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, నాయకులు రాంప్రసాద్, పూదరి నర్సాగౌడ్, కౌన్సిలర్లు యామ రాజయ్య, మల్లాపూర్ మాజీ జడ్పిటిసి జలపతిరెడ్డి, అందె మారుతి, అబ్దుల్ హఫీజ్, అందె భవితరాణి, రోహిణి బేగం, హరిత, రాముగౌడ్, సంతోష్‌రెడ్డి, ముఖీమ్, షకీల్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి, పిఎంపిలను కలిసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని వై ఫంక్షన్ హాల్‌లో నియోవజకవర్గ ఆర్ఎంపి, పిఎంపిల సమావేశం జరగగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్ మంగళవారం వారిని కలిశారు. ఈ సందర్భంగా ఆర్ఎంపి, పిఎంపిలను వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈమేరకు డా.కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ తనను ఆర్ఎంపిలు, పిఎంపిలు తమ ఓట్లు వేసి గెలిపించాలని తాను గెలిచిన తర్వాత ఆర్ఎంపి, పిఎంపి సంఘ అభివృద్ధికి కృషి చేసి అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి, పిఎంపి సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ ఇంజన్ సర్కార్‌కు అవకాశం ఇవ్వండి



నాణ్యత లేని చెక్ డ్యాం నిర్మాణాలు
కేంద్ర నిధులతో మున్సిపల్ అభివృద్ధి
బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రాణిరుద్రమ రెడ్డి

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :
సిరిసిల్ల ప్రజలు ఒక్కసారి డబుల్ ఇంజన్ సర్కార్‌కు అవకాశం ఇస్తే అభివృద్ధిలో నెంబర్‌వన్‌గా చేస్తామని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రాణిరుద్రమ రెడ్డి అన్నారు. మంగళవారం 4వరోజు ప్రజ అశీర్వాద పాదయాత్ర నేహ్రునగర్ అంబా భవాని అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాణిరుద్రమ రెడ్డి మాట్లాడుతూ సిరిసిల్లకు 14 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా గేలిచి స్థానిక ప్రజల అవసరాలక కోరకు అందుబాటులో 14 రోజులు కూడా అందుబాటులో లేదని అన్నారు. వచ్చినప్పుడు వెళ్లిన కలువడని ప్రజలు పాదయాత్రలో తెలిపారు అని అన్నారు. సిరిసిల్ల ప్రజలు ఒక్కసారి డబుల్ ఇంజన్ సర్కరుకు గెలిపించి అభివృద్ధి అంటే చూపిస్తానాని అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని మున్సిపల్ పరిధిలో చెట్లు, డ్రెనేజిలు, రోడ్డు వంటి వాటిలో కేంద్రం నిధులతో జరిగిందని అన్నారు. రాష్ట్రానికి కేంద్రం రేషన్ , వ్యాకిన్ వంటి అందజేయడం జరిగిందని అన్నారు. ప్రజలందరు ఒక్కసారి అశీర్వాదించి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యాక్రమంలో మాజి మున్సిపల్ చైర్మన్ అడెపు రవీందర్, పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, శీలం రాజు, గూడురి భాస్కర్, బొల్గం నాగరాజు, రాజు, మురళి, కైలస్, నరేష్, వంగ అనిల్, శివ మహేశ్వరి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సనుగుల శ్రీ గోవింద రాజుల స్వామిని దర్శించుకున్న ఆది శ్రీనివాస్




చందుర్తి, ప్రభాతవార్త.
వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న సందర్భంగా చందుర్తి మండలంలోని సనుగుల గ్రామంలో గల గోవింద రాజుల స్వామివారిని మంగళవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆది శ్రీనివాస్ ఈ సందర్భంగా ఆ భగవంతుని ఆశీస్సులు, కృపా కటాక్షలు నియోజక వర్గ ప్రజలందరిపై దీవెనలు తనపై ఉండేలా చూడాలని వేడుకున్నారు. ఆది శ్రీనివాస్ ఇలవేల్పు శ్రీ గోవింద రాజుల స్వామి వారు కావడంతో మొదటగా స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. శ్రీనివాస్ వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, ఎంపిటిసి మ్యాకల గణేష్, నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, పొద్దుపొడుపు లింగారెడ్డి, నాగిరెడ్డి, శ్రీనివాస్, అజయ్ రెడ్డి, బొజ్జ మల్లేశం, పరుశ రాం, కనకరాజు, నాగరాజు, పృథ్వీ, సురేందర్ రావు, గణేష్, రాజు, అనిల్, సాయి తదితరులున్నారు.

# వేములవాడలో బిజెపి, కాంగ్రెస్‌లకు బిగ్ షాక్

## బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి కౌన్సెలర్ ముప్పిడి సునంద శ్రీనివాస్, సీనియర్ నాయకుడు రాంపల్లి రాంబాబు, కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకుడు పడిగెల మహేష్ రెడ్డి

## కండువా కప్పి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, చల్మెడ



వేములవాడ, ప్రభాతవార్త.
వేములవాడ పట్టణంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. వేములవాడ పట్టణ 26వ వార్డు కౌన్సెలర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ముప్పిడి సునంద శ్రీణివాస్, కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకులు పడిగెల మహేష్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకుడు రాంపల్లి రాంబాబులు బుధవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహా రావుల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పార్టీలో చేరిన వీరికి జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మీ నర్సింహా రావులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ వేములవాడ పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు పార్టీలో చేరడాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని, పార్టీ అభ్యున్నతి కోసం కష్టపడి పని చేసే ప్రతీ ఒక్కరికి రాబోయే రోజుల్లో సముచిత స్థానం లభిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామ తీర్థపు మాధవి రాజు, సెస్ డైరెక్టర్ నామాల ఉమ లక్ష్మి రాజం, ఎంపిపి బండ మల్లేశం యాదవ్, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాదాడి గజానంద రావు, తీగల రవీందర్ గౌడ్, నరాల దేవేందర్, కౌన్సెలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, యాచమనేని శ్రీనివాస రావు, జడల లక్ష్మి శ్రీనివాస్, నాయకులు గూడూరి మధు, గోపు బాలరాజ్, అక్రం, వాసాల శ్రీనివాస్ తదితరులున్నారు.

# పలువురిని కలిసి మద్దతు కోరిన కూనంనేని

ఖమ్మం, ప్రభాతవార్త
భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు మంగళవారం ఖమ్మంలో పలువురిని కలిసి మద్ధతుకోరారు. తొలుత సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా కార్యాలయంకు చేరుకొని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారవును కలిశారు. కాంగ్రెస్, సిపిఎం మద్ధతుతో పోటీ చేస్తున్న తనకు ప్రజాపంథా మద్ధతు ఇవ్వాలని కోరారు. పోటు రంగారావు సాంబశివరావు అభ్యర్థిత్వం పట్ల సానుకూలంగా స్పందించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను కలిశారు. తనకు మద్ధతు తెలపడం పట్ల సిపిఎంకు కూనంనేని కృతజ్ఞతలు తెలిపారు. ఇరువురు రాష్ట్ర కార్యదర్శులు వర్తమాన రాజకీయాలపై కొద్దిసేపు చర్చించారు. కాంగ్రెస్ ప్రచార కమిటీ కో-చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కూనంనేని నేతృత్వంలోని సిపిఐ బృందం కలిసింది. కొత్తగూడెం నియోజకవ ర్గంలోని పరిణామాలపై పొంగులేటి, సాంబశివరావు చర్చించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రానున్న ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపైన ఇరువురు నాయకులు చర్చించారు. కూనంనేని వెంట సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, నాయకులు జమ్ముల జితేందర్‌రెడ్డి, కూనంనేని కలిసిన వారిలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, పాలడుగు భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకలు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి, ప్రజాపంథా నాయకులు ఆవుల ఆవుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న సిరిసిల్ల వార్త

# సబ్బండ వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

## కాంగ్రెస్ పార్టీ నాయకుడు చక్రదర్ రెడ్డి




సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :
కాంగ్రెస్ పార్టీ సబ్బండ వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందని అని కాంగ్రెస్ పార్టీ నాయకుడు చక్రదర్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రెస్ క్లబ్ నిర్వహించిన సమావేశంలో చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి రెండు ఒకే పార్టీ అని 6నెలల సమయంలో తెలియడం జరిగిందని అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతో సాధ్యం అవుతుందని కాంగ్రెస్ పార్టీలో హైదరాబాద్‌లో రేవంత్ రెడ్డి సమక్షంలో చేరడం జరిగిందని తెలిపారు. బిజెపి పార్టీలో రాష్ట్ర కార్యవర్గ సభ్యడిగా అవకాశం ఇచ్చిన ఒక్క ప్రెస్ మీట్ పెట్టే అవకాశం లేదని అన్నారు. అవీనీతి పరులను శిక్షించడం జరుగుతుందని అని అమిత్‌షా వంటి నాయకులు మాట్లాడినా నేడు రెండు పార్టీలు ఒకటే అని తెలిపోయందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కొసం నా సోంత డబ్బులతో ఖర్చు చేసి పార్టీలో ఉంటే సరి అయిన గుర్తింపు లేదని రెడ్డి సంక్షేమం అభివృద్ధి కోసం మాట్లాడిన ఎలాంటి స్పందన లేక పోవడంతో బిజెపిలో చేరడం జరిగిందని అందులో కూడా బిఆర్ఎస్ ప్రతి రూపం అని తెలుసుకొని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతనికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, మాజి డిసిసి నాగుల సత్యనారయణ, సత్తు శ్రీనివాస్, మిర్యాల్ కార్ శ్రీనివాస్, వైద్య శివప్రసాద్, అకునూరి బాల్‌రాజు, ఎల్లే లక్ష్మినారయణ, రామ్‌రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# టపాసులు కాల్చి సంబరాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :
సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభర్థిగా కేకే మహేందర్ రెడ్డి ప్రకటించినందుకు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో మంగళవారం గాంధిచౌక్‌లో టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టనం కేకే మహేందర్ రెడ్డి ప్రకటించడంతో నాయకులు, కార్యకర్తలలో కొత్త ఉత్సహం నిపండం



జరిగిందని అన్నారు. ఇప్పటికే ప్రజలందరు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, సూర దేవరాజ్, అకునూరి బాల్‌రాజు, యెల్లే లక్ష్మినారయణ, గోలి వేంకటరమణ నాయకులు పాల్గొన్నారు.

# వేములవాడలో నాలుగు నామినేషన్‌లు దాఖలు

వేములవాడ, ప్రభాతవార్త.
వేములవాడలో మంగళవారం నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. వేములవాడ అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ నుంచి ఆది శ్రీనివాస్ నామినేషన్ వేయగా ఎఐఎఫ్‌బి పార్టీ నుంచి గుగ్గిల్ల రవీందర్, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా ఆది వనజ, జింక శ్రీనివాస్‌లు నామినేషన్ వేశారు.

# హుజూరాబాద్‌ను స్మార్ట్‌సిటీగా చేసి చూపిస్తా

**- 70ఏళ్లుగా జరగని అభివృద్ధి.. 9ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగింది.. బిఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్‌రెడ్డి**






**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాల పాటు రాష్ట్రంలో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు పాలన కొనసాగించాయని, ఆ 70 సంవత్సరాల కాలంలో వారు చేయని అభివృద్ధి 9సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి కేసిఆర్ చూసి చూపించాడని, ఆ అభివృద్ధి మన కళ్ల ముందే కదలాడుతున్నదని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డిలు అన్నారు. మంగళవారం హుజూరాబాద్ మండలంలోని బొత్తలపల్లి, జూపాక, రాంపూర్, రంగాపూర్ గ్రామాలతో పాటు హుజూరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 22, 23, 25, 29, 30 వార్డులలో కౌశిక్‌రెడ్డి సుడిగాలిలా పర్యటించారు. ఈ సందర్భంగా కౌశిక్‌రెడ్డి, ఇనుగాల పెద్దిరెడ్డిలు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి 11సార్లు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే 50ఏళ్లకు పైగా అధికారంలో ఉన్నప్పటికి తెలంగాణకు చేసింది ఏమిలేదన్నారు. వారి పాలనలో తెలంగాణ ప్రజలు సాగునీరు, తాగునీరు సరిగ్గా అందించక ప్రజలు నరకయాతన పడ్డారని కౌశిక్‌రెడ్డి గుర్తు చేసారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావించిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులు, చెరువులు, చెక్‌డ్యాంలు నిర్మించుకుని, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలు రూపొందించి, 24గంటల ఉచిత కరెంట్ రైతాంగానికి అందజేసి, రాష్ట్ర అభివృద్ధికి పాటు పడిందన్నారు. రైతాంగానికి 19వేల కోట్ల వ్యవసాయ రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం దేశంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ గత రెండు సార్లు గెలిచిన సమయంలో అప్పుడు మ్యానిఫెస్టోలో పెట్టని అద్భుతమైన పథకాలు రూపొందించి రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి శ్రీకారం చుట్టారన్నారు. ఇప్పుడు ప్రభుత్వంలో నడుస్తున్న సంక్షేమ పథకాలతో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజానికానికి అర్హులైన నిరుపేదలకు అందించనున్నట్లు తెలిపారు. హుజూరాబాద్ మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించిన కౌశిక్‌రెడ్డి హుజూరాబాద్ పట్టణాన్ని కరీంనగర్ జిల్లాకే ఆదర్శ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతానని ఒక్కసారి ఓటు వేస్తే 5సంవత్సరాల కాలంలో అభివృద్ధిలో నా నిజాయితీని నిరూపించుకుంటానని ఓటర్లకు విజ్ఞప్తి చేసారు. నాకు ఏడు సార్లు ఓట్లు వేయడం అవసరం లేదని.. ఈ ఒక్కసారి ఓటు వేస్తే మీ నీడలో మీకు సేవ చేసుకుంటానని కౌశిక్ రెండు చేతులు జోడించి అభివాదం చేసారు. నియోజకవర్గంలో ప్రభుత్వ సంక్షేమ పథకం అందని ఇళ్లు లేదంటే అతిశేయోక్తి కాదు.. తిరిగి మూడోవసారి కేసిఆర్ ముఖ్యమంత్రి కాబోతున్నాడు. హుజురాబాద్‌కు వెయ్యికోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి నా బలం నిరూపించుకుంటానని కౌశిక్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్, రాష్ట్ర బిఆర్ఎస్ కార్యదర్శి బండ శ్రీనివాస్, కౌశిక్‌రెడ్డి సతీమణి శాలినిలతో పాటు పలువురు బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# నిజాయితీకి మారుపేరు జీవన్‌రెడ్డి

- జగిత్యాల భవిష్యత్ కోసం జీవన్‌రెడ్డి గెలువాలి
- అత్యధిక మెజార్టీతో గెలిపించాలి - ఎఐసిసి కార్యదర్శి వంశీ చందర్‌రెడ్డి పల్లె పల్లె కదిలింది
- మీ వెంటే మేమంటూ జీవన్‌రెడ్డికి మద్దతుగా కదిలిన అభిమాన జనం
- జగిత్యాల జిల్లా నలుమూల నుండి స్వచ్ఛందంగా తరలి వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు,అభిమానులు.
- జన సంద్రమైన జగిత్యాల వీధులన్నీ కాంగ్రెస్ జెండాలతో జగిత్యాల జైత్రయాత్రను మరిపించిన కాంగ్రెస్ ర్యాలీ
- కాంగ్రెస్ శ్రేణుల్లో ఉరకలెత్తిన ఉత్సాహం
- ప్రశ్నించే గొంతుకకు పట్టం కడుతామంటు జగిత్యాల
- జీవన్‌రెడ్డి నామినేషన్‌కు మద్దతుగా భారీ ర్యాలీ
- ఆకట్టుకున్న పులి వేషాదారులు, ఒగ్గుడోలు కళాకారుల ప్రదర్శన
- జీవన్‌రెడ్డికి నాగలి బహుకరించిన అభిమానులు, జీవన్‌రెడ్డికి మద్దతుగా బారీ ర్యాలీ
- కాంగ్రెస్ నాయకులు,అభిమానులు కార్యకర్తలతో కిక్కిరిసిన జగిత్యాల వీధులు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** నిజాయితీకి మారుపేరు జీవన్‌రెడ్డి అని జగిత్యాల భవిష్యత్తు కోసం ఈ అసెంబ్లీ ఎన్నికల్లో జీవన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎఐసిసి కార్యదర్శి వంశీ చందర్‌రెడ్డి పేర్కొన్నారు.జీవన్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా జగిత్యాల నలుమూలల నుండి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువకులు జీవన్‌రెడ్డికి మద్దతుగా తరలివచ్చారు. జగిత్యాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తాటిపర్తి జీవన్‌రెడ్డి మంగళవారం కొండగట్టు ఆంజనేయ స్వామికి ముడుపు కట్టిన అనంతరం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ నుండి కాంగ్రెస్ శ్రేణుల భారీ ర్యాలీ మధ్య బయలుదేరి,జంబిగద్దె మీదుగా గొల్లపల్లి రోడ్డు,పాత బస్టాండ్ ర్యాలీగా వెళ్లి,స్తానిక ఆర్‌డిఓ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు.అనంతరం పాత బస్టాండ్ నుండి గంజ్‌రోడ్డు,టవర్ సర్కిల్ మీదుగా కొత్త బస్టాండ్ వరకు డప్పు చప్పుల్లు,పాటలతో కార్యకర్తల నినాదాలు,ప్లకార్డుల ప్రదర్శనతో భారీ ర్యాలీగా తరలివెళ్లి కొత్త బస్టాండ్ వద్ద కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు,నాయకులు,అబిమానుల్ని ఉద్దేశించి మాట్లాడారు.జీవన్‌రెడ్డి గెలుపు ఖాయమని గుండెల నిండా అభిమానంతో తరలివచ్చి జీవన్‌రెడ్డికి మద్దతు తెలిపారు.ఎఐసిసి కార్యదర్శిగా వంశీ చందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎఐసిసి కార్యదర్శిగా రాలేదు జీవన్‌రెడ్డి అభిమానిగా వచ్చానని వంశీ చందర్‌రెడ్డి అన్నారు. కరుడుగట్టిన కాంగ్రెస్ వాది,రైతు బాంధవుడు జీవన్‌రెడ్డి.నీతి,నిజాయితీకి మారు పేరు జీవన్‌రెడ్డి.ప్రజల శ్రేయస్సు కోసం,ప్రజల అభివృద్ధి కోసం జీవన్‌రెడ్డి పాటు పడ్డారు.40 ఏళ్లుగా కట్టే కుర్చి మీద కూర్చుని ప్రజలకు సేవలందిస్తున్నారన్నారు. పిసిసి అధ్యక్ష పదవి కన్న జగిత్యాల మాజీ ముఖ్యమని ,పిసిసి పదవిని సైతం కాదనుకున్నారని ఎఐసిసి కార్యదర్శి వంశీ చందర్‌రెడ్డి అన్నారు. నవంబర్ 30న చెయ్యి గుర్తుకు ఓటు వేసి జీవన్‌రెడ్డిని ప్రజలు కంటికి రెప్పల కాపాడుకోవాల్సిన బాధ్యత జగిత్యాల ప్రజలపై ఉందన్నారు. అనంతరం జగిత్యాల నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ చివరి శ్వాస వరకు ప్రజా సేవకే నా జీవితం అంకితమని,కాంగ్రెస్‌పాలనలోనే జగిత్యాల అభివృద్ధి జరిగిందని అన్నారు.నామినేషన్ అనంతరం ర్యాలీతో వెళ్లి కొత్త బస్టాండ్‌లో జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపు ప్రధానం కాదు.తనకు అండగా నిలిచేందుకు వేలాదిగా తరలి వచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఓడినా గెలిచినా ప్రజల మధ్యనే ఉన్నానని,జగిత్యాల ప్రజలు నా వెన్నంటి ఉన్నారని అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో పులి వెందులకు దీటుగా జగిత్యాలను అభివృద్ధి చేశామని అన్నారు.23 జిల్లాల ఏర్పాటులో భాగంగా జగిత్యాల జిల్లా ఏర్పాటు చేశారని,జగిత్యాల జిల్లాగా ఏర్పాటు చేసేందుకు అర్హత లేదా అని నిలదీశారు.జిల్లాకో వైద్యా కళాశాల ఏర్పాటు చేయాలని భావించి జగిత్యాలలో వైద్య కళాశాల ఏర్పాటు చేశారు. కెటిఆర్ కన్న పదేళ్ల ముందే జగిత్యాలలో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేసినామని గుర్తు చేశారు.కామారెడ్డిలో రేవంత్‌రెడ్డి గెలుపు ఖాయమని జీవన్‌రెడ్డి అన్నారు.అభివృద్ధి తెలంగాణ ప్రజల హక్కు అని అన్నారు.తెలంగాణవస్తే ఉద్యోగాలు వస్తాయని సకల జనులు ఉద్యమిస్తే ఎంత మందికి ఉద్యోగాలు వచ్చినాయని చెప్పాలని అన్నారు.వాళ్ల కుటుబంలో మాత్రం ఉద్యోగాలు వచ్చినాయని అన్నారు.కెసిఆర్ పాలనలో ఉద్యోగులు,కనీసం ఒకటో తారీఖు జీతం వచ్చినా చాలు అనే పరిస్థితి దిగజారిందని బిఆర్ఎస్ పాలనలో క్వింటాళ్లుపై 5 నుండి 10 కిలోలు కోత రద్దు చేసి ఒక లక్ష ఇస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 2 లక్షల బాలిక సంరక్షణ పథకాన్ని కెసిఆర్ రద్దు చేసి ఒక లక్ష ఇస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని అన్నారు. రైతుకు ఎకరానికి రూ.10వేలు లబ్ది చేకూరుస్తామని అన్నారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెన్షన్ పెరగాల్సిన అవసరం ఉంది.పెన్షన్ రూ.4000 ఇస్తామని అన్నారు.వయస్సుతో ని మిత్తం లేకుండా వివాహం అయిన ప్రతి ఆడబిడ్డకు రూ.2500 ఇస్తామని అన్నారు.2014 నుండి బిడి చేసే వారు బిడి కార్మికులు కాదా నిలదీశారు.ఎటువంటి ఆంక్షలు లేకుండా బిడి కార్మికులకు అందరికీ రూ.4000 పెన్షన్ ఇస్తామని అన్నారు.కళ్యాణలక్ష్మి పథకం కింద లక్షతో పాటు పెళ్లి కూతురుకు తులం బంగారం ఇస్తామని అన్నారు.సిలిండర్ రూ.500 లకే ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్‌పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు,మహిళలు,రైతులు పాల్గొన్నారు.



# ఈటల రాజేందర్‌కు.. విజయతిలకం దిద్దుతున్న ఆయన సతీమణి జమున

**- హుజూరాబాద్ కంటే.. గజ్వేల్‌లోనే ఎక్కువ మెజార్టీ వస్తది.. ఈటల**



**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** మరికొద్ది రోజుల్లో జరుగనున్న అసెంబ్లీ సాధారణ ఎన్నికల కోసం గత 5రోజులుగా నామినేషన్ల పర్వం రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్నది. 2004 సంవత్సరం నుండి ఇప్పటి వరకు ఏడు సార్లు ఈటల రాజేందర్ పోటీ చేసిన ఎన్నికలలో సతీమణి జమున ఆనవాయితీగా నమ్ముకున్న ముహూర్తంలో భర్త నుదుట విజయతిలకం దిద్దడం ఆ కుటుంబంలో ఆనవాయితీగా ఇది ఎనిమిదోవ సారి మంగళవారం హుజూరాబాద్ శాసనసభ్యుడు ఈటల రాజేందర్ గజ్వేల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసిఆర్‌పై పోటీ చేయడానికి నామినేషన్ వేయ్యబోతున్న తరుణంలో ఆమె సతీమణి జమున విజయ తిలకం దిద్ది, మంగళహారతి ఇచ్చి బయలుదేరిన కారుకు శుభంగా ఎదురుగా వచ్చి పంపారు. దీనితో గడిచిన 23సంవత్సరాల కాలంలో హుజూరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉండి, ప్రతికారంతో రగిలిపోతున్న ఈటల రాజేందర్ ఆరు మాసాల క్రితం సవాల్ విసిరనట్లుగానే ముఖ్యమంత్రిపై పోటీకి గజ్వేల్‌లో రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు జి కిషన్‌రెడ్డి, ఈటల సతీమణి జమున, ఇతర బిజెపి శ్రేణులతో వెళ్లి గజ్వేల్‌లో నామినేషన్ దాఖలు వేసారు. ఈ నెల 9 గురువారం నాడు హుజూరాబాద్ అభ్యర్థిగా నామినేషన్ వేయడానికి హుజూరాబాద్‌లో సన్నాహాలు జరగుతున్నాయి. ఈటల రాజేందర్ అన్నంత పని చేసాడని, కేసిఆర్‌పై పోటీ చేస్తానని ఆనాడు అన్నప్పుడు ఏదో రాజకీయ సవాల్ అనుకున్నారు. నిజ ంగా ఈటల మొండి మనిషి అని, హుజూరాబాద్ నియోజకవర్గంలో సర్వత్ర చర్చలు జరుగుతున్నాయి. గజ్వేల్‌లో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన అనంతరం ఈటల రాజేందర్ మీడియా మాట్లాడుతూ తన నామినేషన్ పర్వానికి 20వేల మందిని ఆహ్వానిస్తే 50వేల మంది తరలివచ్చారని, ఈ జనసంద్రం చేస్తుంటే ఈసారి హుజూరాబాద్‌లో కంటే గజ్వేల్‌లోనే ఎక్కువ వస్తుందని ఈటల రాజేందర్ ఆశాభావం వ్యక్తం చేసారు.

# జిల్లా పోలీసులకు ఉలేన్ కోట్స్ పంపిణీ



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా పోలీసులకు మంజూరు అయిన నూతన ఉలేన్ కోట్స్‌ను మంగళవారం జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పోలీస్ ప్రధాన కార్యాలయంలో పంపిణీ చేశారు.విధి నిర్వహణలో పోలీస్ వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు హైదరాబాద్‌లోని డిజిపి కార్యాలయం నుండి తెప్పించి సిబ్బందికి పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది సంక్షేమానికి అత్యంత ప్రాదాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు.జిల్లా పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరు వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు.పోలీస్ శాఖ గుర్తులతో కూడిన చలి కోట్,ఇతర వస్తువులను జాగ్రత్త చేసుకోవడం,పోలీస్ సిబ్బంది మాత్రమే వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్‌రావు,అడ్మిన్ ఆర్ఐ జానిమియా,ఆర్ఎస్ఐ వినోద్‌రెడ్డి పాల్గొన్నారు.

# చేసిన అభివృద్ధిని చూసి తిరిగి బారాసకు మద్దతు ఇవ్వాలి

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**ధర్మపురి,ప్రభాతవార్త :** ధర్మపురి నియోజకవర్గంలో ఎప్పుడు లేని విధంగా ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని,చేసిన అభివృద్ధిని చూసి త్వరలో జరగనున్న ఎన్నికల్లో తిరిగి భారాసకు మద్దతు తెలుపాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.ధర్మపురి మండలం రాయపట్నం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరగా,మంత్రి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు.ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తిరిగి బారాసను గెలిపించుకోవాల్సిన బాద్యత అందరిపైన ఉందని సూచించారు.



# రాష్ట్ర స్థాయి ఎన్‌సీఎస్‌సీ పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ నమూన

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :** నేటి కాలంలో విద్యార్థులకు అన్ని వసతులను కల్పించాలని, వారి అభివృద్ధే ధ్యేయంగా ప్రధాన లక్ష్యంగా ముందుకు కొనసాగి ఉత్తమంగా వ్యవహరించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ - టెక్నో స్కూల్‌కు చెందిన విద్యార్థి చేసిన నమూన ఎన్‌సీఎస్‌సీ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన సభకు నరేందర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ .. సైన్స్ చాలా కీలకంగా వ్యవహరిస్తుందని, నూతన ఆవిష్కరణలకు బీజం వేస్తుందని తద్వారా సమాజంలో వివిధ రంగాలలో ఎన్నో విప్లవాలు చోటుచేసుకుంటున్నాయని తెలుపుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు సైన్స్ పట్ల చాలా అవగాహన కల్పించాలని, అందులోన విషయాలను సమగ్రంగా విశేషన ఆధారంగా బోధించాల్సిన అవసరం చాలా ఉందని తెలిపారు. విజయాన్ని నిర్ణయించే విధంగా పలు పోటీ పరీక్షలలో సైన్స్ అంశానికి చాలా ప్రాముఖ్యత ఉంటుందని, అందులో ప్రవేశపెడుతున్న పలు సంస్కరణలకు ధీటుగా వెలువడుతున్న మార్పులకు అనుగుణంగా విద్యను అందజేయాలని, పరిశోధనకు అవకాశం ఇవ్వాలని తెలుపుతూ ప్రతి ఒక్కరూ వైజ్ఞానిక శాస్త్రం పట్ల ఆసక్తిని కనబర్చడమే కాకుండా, అందులో తెలుపబడినటువంటి విభిన్న విషయాలను విశ్లేషణాత్మకంగా తెలుసుకోవాలని, వాటిని ఆచరణలో పెట్టినట్లయితే అద్భుతాలకు అవకాశం ఇచ్చిన వారమవుతామని తెలిపారు. ప్రాథమిక స్థాయిలో విశేష ప్రతిభను కనబరచినందుకు గాను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. అందుకు అనుగుణంగా సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేటు పాఠశాలలో నిర్వహింపబడిన జిల్లా స్థాయి ఎన్‌సీఎస్‌సీ పోటీలలో పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న



టీ.హర్షవర్ధన్ అత్యుత్తమ ప్రదర్శనతో త్వరలో నిర్వహింపబడే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి రూపొందించిన ఎకోఫ్రెండ్లీ స్టూడెంట్ బెంచ్ చాలా ఆలోచింపచేసే విధంగా స్ఫూర్తిదాయకంగా ఉందని న్యాయనిర్ణేతలు ప్రశంసించారని తెలిపారు. ఈ సందర్భంగా విజేతకు పుష్పగుచ్ఛంతో పాటు అర్హత పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర స్థాయిలోను విశేష ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మి మోసపోవద్దు

### - మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని కరీంనగర్ భారసా ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. మంగళవారం కరీంనగర్ పట్టణంలోని పద్మనాయక మినీ కళ్యాణమండపంలో నాయి బ్రాహ్మణ, వడ్డెర సంఘం సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. కరీంనగర్ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నానని అన్నారు. ప్రతి గ్రామంఓల సీసీ రోడ్డు, డ్రైనేజీ అభివృద్ధి పనులు చేశానని చెప్పారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరికీ ఏదో రకంగా ప్రభుత్వ సంక్షేమం అందుతుందని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్‌ను, నాల్గోసారి ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆత్మీయ సమ్మేళనంలో నగర మేయర్



యాదగిరి సునీల్ రావు, భారాసా నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు, వడ్డ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# చిగురుమామిడి మండల ప్రజలకు పోలీస్ శాఖ విజ్ఞప్తి

### - ప్రశాంత ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలి

### - సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ బండి రాజేష్

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు చిగురుమామిడి మండల ప్రజలకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేస్తున్నామని ఎస్సై బండి రాజేష్ మంగళవారం రోజున విలేకరులతో తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ సోషల్ మీడియాలో గానీ, ప్రచారంలో గానీ, ఏ పార్టీకి సంబంధించి వ్యక్తిగత దూషణలు చేయడం, అడ్డుకోవడం సరికాదని అలా అడ్డుకున్నప్పుడు అది ఎన్నికల నియమావళి ఉల్లంఘన అవుతుందని ఫలితంగా చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై హెచ్చరించారు. సోషల్ మీడియాకు సంబంధించి గ్రూపులో రెచ్చగొట్టే, వివాదాస్పద, మనోభావాలు దెబ్బతీసే పోస్టులు ఎవరైనా గ్రూపు మిత్రులు చేసినప్పుడు అట్టి మెస్సేజ్‌లు గ్రూప్ అడ్మిన్ వెంటనే డిలీట్ చేయడం గానీ, అవసరం అయితే సదరు సభ్యుడిని సైతం గ్రూపు నుండి రిమూవ్ చేయాలన్నారు. ఒకవేళ అలా కానీ పక్షంలో పోస్టు చేసిన సభ్యుడితో బాటు గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుత ఎన్నికల తరుణంలో సోషల్ మీడియా వినియోగం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వివాదాస్పద పోస్టులను లైక్ చేసినా, షేర్, ఫార్వార్డ్ చేసినా చర్యలు తప్పవన్నారు. ప్రశాంత ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించి ఎలక్షన్‌ను విజయవంతం చేయాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అంశాలు ఏవైనా మీ దృష్టికి వస్తే వెంటనే మా పోలీస్ శాఖకు తగిన సమాచారం వెంటనే ఇవ్వాలని ఎస్సై బండి రాజేష్ కోరుతున్నారు.



# కరీంనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

### - పాదయాత్ర ప్రారంభించిన ఎంపీ బండి సంజయ్

**కరీంనగర్, ప్రభాతవార్త :** ప్రజలు ఓటు వేసి అవకాశం కల్పిస్తే కరీంనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని బీజేపీ పార్టీ అభ్యర్థి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం కరీంనగర్ పట్టణం 24,25 డివిజన్‌లోని అంబేద్కర్ నగర్, కిసాన్‌నగర్‌లలో మొదటి రోజు ఆయన పాదయాత్రను ప్రారంభించారు. చిన్నారుల నుండి మొదలుకొని వృద్ధుల వరకు పాదయాత్రలో అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా



బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ .. కరీంనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు, అసెంబ్లీ ఎన్నికల్లో తనకు ఓటు వేసి అవకాశం ఇవ్వాలని ప్రజలను ఆయన కోరారు. పువ్వు గుర్తుకు ఓటేయండి, తెలంగాణ రాష్ట్ర భవితను మార్చండి అంటూ ప్రతి ఇంటికి వెళ్ళి ఓట్లు అడుగుతున్నాననీ చెప్పారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. పాదయాత్రలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుచరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌లో సత్తా చాటిన పారమిత విద్యార్థులు



**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :** జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి పోటీలకు నగరంలోని పారమిత ఉన్నత పాఠశాల, పారమిత హెరిటేజ్ పాఠశాల నుండి 2 ప్రాజెక్టులు అర్హత సాధించాయని పాఠశాలల డైరెక్టర్ హనుమంతరావు తెలిపారు. గత జూలై 10వ తేదీన కరీంనగర్ పట్టణంలో సాయి మానేరు పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌లో పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ ప్రదర్శనకు జిల్లాలోని పలు పాఠశాలల నుండి 97 ప్రాజెక్టులు పాల్గొనగా, పారమిత ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతన్న డీ.శివచరణ్‌రెడ్డి, బీ.గౌరీష్ 6వ తరగతి చదువుతున్న కే.ఋగ్వేద్‌లు రూపొందించిన వెండర్స్ ఫ్రెండ్లీ వెజ్జేబుల్ కార్డ్, పారమిత హెరిటేజ్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సీ.హెచ్.శాన్విప్రియ, సుప్రీతిచౌహాన్‌ల విద్యలు రూపొందించిన మక్క ఉత్పత్తిని పెంపొందించే విధానాలు అనే పేరుతో ప్రదర్శించిన 2 ప్రాజెక్టులు డిశంబర్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాయి. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులను పారమిత పాఠశాలల అధినేత డా.ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. డైరెక్టర్‌లు ప్రసూన, రస్మిత, అనుకర్‌రావు, వినోదరావు, యు.వీ.ఎం ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, రితేష్ మహత, ప్రోగ్రామ్ హెడ్ గోపికృష్ణ, గైడ్ టీచర్స్ శ్రీనాథ్, అంజన్‌కుమార్, లలిత్‌మోహన్ సాహు, భరత్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు.

## కాంగ్రెస్ కార్యకర్తల ఆందోళన

### - అసమ్మతి నేతను బుజ్జగించిన పురుమల్ల శ్రీనివాస్

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ కష్టకాలంలో పార్టీ జెండాలు మోస్తూ, పార్టీని విడకుండా కష్టపడుతున్న తమ నాయకుడు, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డికి మద్దతుగా పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కరీంనగర్ డిసిసి కార్యాలయం ముందు మంగళవారం ధర్నా చేశారు. విషయం తెలుసుకున్న కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్, డిసిసి కార్యలయానికి చేరుకొని ధర్నా చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అసమ్మతి నేత నరేందర్‌రెడ్డిని, కార్యకర్తలను బుజ్జగించారు. పార్టీ కోసం దశాబ్దాలుగా కష్టపడుతున్న, మీ కష్టానికి తగ్గ ఫలితం వచ్చేలా చూస్తానని శ్రీనివాస్ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. అధిష్టానం ఆశీస్సులతో నాకు టికెట్ దిక్కనప్పటికీ మీ సహాయ సహకారాలు నాకు తప్పక అందించాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న కార్యకర్తలకు అన్యాయం జరగకుండా చూస్తానని, పార్టీలో కష్టపడ్డ కార్యకర్తలందరికీ సముచిత స్థానం లభించే విధంగా కృషి చేస్తానని అన్నారు. ధర్నాలో జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు చర్ల పద్మ, సయ్యద్ అఖిల్, పొరండ్ల రమేష్, జీడి రమేష్, షబానా బేగం, ధన సింగ్, కీర్తి కుమార్, సందీప్ ఖమురుద్దీన్, షహెన్షా, ఎజ్రా, ముక్క భాస్కర్, కుర్ర పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ మాటిస్తే తప్పదు.. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రణవ్



వీణవంక, ప్రభాత వార్త:

ప్రజలారా బిజెపి, బిఆర్ఎస్ మాటలను నమ్మి మోసపోవద్దని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పదని, మీ కష్టాలను నా కష్టాలుగా భావించి, మీ బిడ్డగా పనిచేస్తా.. ఒక్కసారి దీవించండి అని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ ప్రాధేయపడ్డారు. మంగళవారం శాసన సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని నర్సింగాపూర్, వల్భాపూర్, కనపర్తి, బేతిగల్ గ్రామాల్లో పాల్గొనగా ఆయా గ్రామాల నేతలు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు డప్పుచప్పుళ్ళతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలను ఉద్దేశించి అభ్యర్థి ప్రణవ్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పాలిస్తున్న బిఆర్ఎస్ ఇచ్చిన హామీలైన డబుల్ బెడ్ రూంలు, దళితులకు 3 ఎకరాల భూమి, నిరుద్యోగలుకు భృతి, ఇంటికో ఉద్యోగం కల్పించకుండా ప్రభుత్వం విఫలమైందన్నారు. అదే విధంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీకి చెందిన ఎమ్మెల్యేను పాపామని గెలిపిస్తే తట్టెడు మట్టి పోయలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు ప్రత్యేక రాష్ట్రాన్ని అందించిందన్నారు. రేపు జరుగబోయే ఎన్నికల్లో మా పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలైన 2వేల పెన్షన్ ను 4వేలు, గ్యాస్ సిలిండర్ 5 వందలకు , రైతులకు, కౌలు రైతులకు సంవత్సరానికి పెట్టుబడి సహాయం కింద 15వేలు, వ్యవసాయ కూలీలకు సాలీనా 12 వేలు, పేదల గృహ నిర్మాణానికి 5 లక్షలతో పాటు రైతులకు 2 లక్షల రుణమాఫీ, పేదింటి ఆడబిడ్డ వివాహాలకు తల్లి దీవెన పేరుతో లక్షానూట పదహారు లతో పాటు తులం బంగారం వంటి ప్రభుత్వం అధికారంలో రాగానే అమలు చేస్తామని, ఇచ్చిన మాట ను మా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. నాకు ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇవ్వండి, ఇక్కడి నుండి బిజెపి ఎమ్మెల్యేకు ఏడు సార్లు అవకాశం ఇచ్చారు, నాకు ఒక్కసారి అవకాశం ప్రజా సంక్షేమంతో పాటు అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. మా తాతా స్వర్గీయ వొడితల రాజేశ్వర్ రావు ఆశయ సాధనకు కోసం రాజకీయాల్లోకి వచ్చానని, సంపాదన కోసం కాదని అన్నారు.

### కార్యకర్తలకు అండగా ఉంటా....

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కొంత మంది భయబ్రాంతులకు గురి చేస్తున్నారని, నా దృష్టికి వచ్చిందని, కార్యకర్తలను నా ప్రాణం సమానంగా చూసుకుని అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శ్యాం సుందర్ రెడ్డి, జమ్మికుంట మండల సీనియర్ నాయకులు, న్యాయవాది సదయ్య, తుమ్మెటి సమ్మిరెడ్డి, సారంగపాణి, పత్తి కృష్ణారెడ్డి, వీణవంక మండల నేతలు గంగాడి రాజిరెడ్డి, అతిధి బిల్డర్ రాకేష్ రెడ్డి, సాహెబ్ హుస్సేన్, శ్రీపాల్ రెడ్డి, ఎంపిటిసి దేవేందర్, గ్రామశాఖ అధ్యక్షులు సాయిలు, గట్టయ్య, శ్రీపాల్ రెడ్డి, చొక్కారావులతో పాటు ప్రసాద్, రాజేష్, అనిల్, అజయ్, సమ్మిరెడ్డిలతో పాటు వివిధ గ్రామాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైదానంలో మార్నింగ్ వాక్ చేసిన బిఎస్పి అభ్యర్థి ప్రశాంత్ గౌడ్..



జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట డిగ్రీ కళాశాల మైదానంలో మంగళవారం ఉదయం బిఎస్పి అభ్యర్థి పల్లె ప్రశాంత్ గౌడ్ మార్నింగ్ వాకర్స్ తో కలిసి వాకింగ్ చేశారు. ఈ సందర్భంగా వాకర్స్ తో కలిసి వాకింగ్ చేశారు. ఈ సందర్భంగా వాకర్స్ తో ఆయన మాట్లాడుతూ బహుజన రాజ్యం స్థాపించడం కోసం ప్రతి ఒక్కరు బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి పల్లె ప్రశాంత్ గౌడ్ ఏనుగు గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నియోజకవర్గ ఇంచార్జి వాసాల రామస్వామి, జిల్లా ఈసీ మెంబర్ పులల నరేష్, నాయకులు మేకల రవీందర్, మారపల్లి మొగిలియ్య, వాసాల సంతోష్, దిలీప్, అజయ్, వీణవంక మండల అధ్యక్షులు కొంగల కుమార్ యాదవ్, ఇల్లందకుంట మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ఇంటింటికి ప్రచారం

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి గడపగడపకు వెళ్ళి ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 16,18,19,20,22,27వ వార్డులలో సోనియాగాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ సలీం పాష, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ జాయింట్ కో ఆర్డినేటర్ చిన్నింటి నాగేంద్ర, అరుకాల కార్తీక్, వార్డు అధ్యక్షులు పందిళ్ళ శంకర్, పైతరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఛలో హైదరాబాద్ విశ్వరూప మహాసభ వాల్ పోస్టర్ విడుదల..



కమలాపూర్, ప్రభాత వార్త:

విశ్వరూప మహాసభను విజయవంతం చేయుటలో భాగంగా మంగళవారం కమలాపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఈనెల 11న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరుగు విశ్వరూప మహసభను విజయవంతం చేయుట కోసం కమలాపూర్ బస్టాండ్ ఆవరణలో విశ్వరూప మహసభ వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. అనంతరం ఎంపిస్సి జిల్లా కన్వీనర్ గంగారపు శ్రీనివాస్ హజరై వారు మాట్లాడుతూ కమలాపూర్ మండల కేంద్రంలో ఉండు అన్ని గ్రామాల మాదిగ అన్నలు, అక్కలు, చెల్లెలు, తమ్ముళ్ళు, తల్లులు, కుల పెద్దలు వర్గీకరణకు మద్ధతు తెలిపే అన్ని సంఘాల నాయకులు, కార్యకర్తలు అందరూ కూడా ఇంటికి తాళం వేసి ప్రతి ఒక్కరు విశ్వరూప మహసభకు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేసి ఎస్సి వర్గీకరణ సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలువేరు సంపత్, ఎంఎస్పి జిల్లా నాయకులు అంకిల్ల రాజు, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు జేరిపోతుల రమేష్, మాజీ ఎంపిటిసి ఆకునూరి సాంబయ్య, పుల్ల వినోద్ కుమార్, వేల్పుల కుమార్, పోడేటి రాజు, అంకిల్ల రామస్వామి, మౌటం చిరంజీవి, పుల్ల రవి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పివి హుజురాబాద్ జిల్లా సాధన కమిటి కరపత్రం ఆవిష్కరణ..

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలో మంగళవారం పివి జిల్లా సాధన కమిటీ పలు డిమాండ్లతో కూడిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాధన కమిటి సభ్యులు, సాధన కమిటి జేఏసి కన్వీనర్ భీమోజు సదానందం, ఈదులకంటి రవీందర్ రెడ్డి లు మాట్లాడుతూ హుజురాబాద్ ను పివి జిల్లాగా ఏర్పాటు చేయడానికి అన్ని యోగ్యతలున్నప్పటికి గత ఉప ఎన్నికల్లో ఈ కోరికను అమలు చేయాలని ప్రభుత్వానికి వినతి పత్రం ఇచ్చినప్పటికి తాత్సర్యం చేస్తున్నారని, ఏ పార్టీలకు వ్యతిరేఖం కాదని ఈ ప్రాంత ప్రజలకు పరిపాలన సౌలభ్యంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం ఎన్నికల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు మా పార్టే అధికారంలోకి వస్తే జిల్లా ప్రకటించేందుకు కృషి చేస్తామని అంటున్నారని వివరించారు. జిల్లా ఏర్పాటు తో ఈ ప్రాంత ప్రజలకు వైద్యం, విద్య, ఉపాధీ అవకాశాలు దొరుకుతాయని, జిల్లా ఏర్పడే అంత వరకు మా ఉద్యమాన్ని ఈ ప్రాంత ప్రజల మద్ధతుతో ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్రాజం, వేల్పుల రత్నం, రాజయ్య, సర్పంచ్ వరలక్ష్మి, గెల్లు మల్లయ్య, మధునయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## హుజురాబాద్‌లో 5నామినేషన్‌లు దాఖలు

### ఎమ్మెల్యే ఈటల తరుపున ఆయన సొదరుడు భద్రయ్య నామినేషన్ దాఖలు..



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

హుజురాబాద్ శాసనసభ స్థానంలో ఎమ్మెల్యేలుగా పోటీ చేయబోతున్న అభ్యర్థులు మంగళవారం నాడు 5నామినేషన్లు దాఖలు అయినట్లు హుజురాబాద్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్ రాజు తెలిపారు. బిజెపి పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ తరుపున ఆయన సొదరుడు ఈటల భద్రయ్య, ఈటల రాజేందర్ సతీమణి జమున తరుపున ఈటల రాజేందర్ మరో సొదరుడు ఈటల సమ్మయ్య నామినేషన్ దాఖలు చేసారు. ధర్మాసమాజ పార్టీ తరుపు న చిలువేరు రమేష్, యుసిసిఆర్ఐ (ఎంఎల్) పార్టీ అభ్యర్థి బిసాడి ముకుంద రావు, స్వతంత్ర్య అభ్యర్థిగా సిలివేరు శ్రీకాంత్ నామినేషన్ దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఇప్పటి వరకు హుజురాబాద్ నియోజక వర్గంలో 13 నామినేషన్లు దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు.

## తెలంగాణ ఇచ్చిన పార్టీకి అవకాశం ఇవ్వాలి



జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని విలాసాగర్, పాపయ్యపల్లి గ్రామాల్లో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ఓటర్లకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు అన్నం ప్రవీణ్, పర్లపల్లి నాగరాజు, పోతరాజు రాజు, ఏబుషి అజయ్, ఇటుకల గణేష్, పచ్చిమట్ల భాను, బిజిగిరి శ్రీకాంత్, దీపక్, మోరే శివ, సాగర్, కార్తీక్, అవినాష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత..

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

నిరుపేదలకు ఆపదలో, కష్టాలలో ఉన్న వారికి అండగా టిజిపిఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) నిలుస్తూ భరోసా కల్పిస్తున్నారు. వివరాలలోకి వెళ్తే జమ్మికుంట పట్టణంలో ఫుట్ పాత్ పై చర్మకారుల వృత్తి చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుండగా గత సంవత్సరం క్రితం కాలం కాటేసి పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో నివాసం ఉంటున్న మడిపల్లి కొమురయ్య (65) మరణం గురించి పట్టణంలోని టిజిపిఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్‌ను కలిసి కన్నీరు మున్నీరు కావడంతో చలించి పోయి ఆయన మానవతావాదంతో ఆలోచించి తన భర్త సంవత్సరీకానికి 50కిలోల బియ్యాన్ని మంగళవారం రోజున తన ప్రభు ఆర్ట్ గ్యాలరీలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పరిసర ప్రాంతాలలో ఉంటూ ఆకలితో, కష్టాలతో, కన్నీళ్ళతో, ఇబ్బందులలో ఉన్న వారికి మన వంతుగా సహాయ, సహకారాలు అందిస్తూ వారికి భరోసా కల్పిస్తూ కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య, అనిల్, రమేష్, ప్రతాప్, ప్రశాంత్, సుదర్శన్, అశోక్, నవీన్, కళాకారులు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

# రామగుండం శాసన సభ్యునికి బుద్ధి చెప్పే సమయం వచ్చింది

**- కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం శాసన సభ్యునికి బుద్ధి చెప్పే సమయం వచ్చిందని కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. 6వ డివిజన్ సప్తగిరి కాలనీలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గడ్డం శ్రీనివాస్ రమాదేవి తమ అనుచరులు వెయ్యి మందితో రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం ప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సిన స్థానిక ఎమ్మెల్యే ఇసుక దోపిడీ, బూడిద దోపిడీ చేస్తూ, ఉద్యోగాలు అమ్ముకున్నారని, స్థానిక శాసన సభ్యుడిగా ఓట్ల ద్వారా బుద్ధి చెప్పే సమయం వచ్చిందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మాయ మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, పేద ప్రజలకు అప్పుడు న్యాయం జరుగుతుందని అన్నారు. 20 రోజులు ఓపికగా ఉండాలని, ఇక కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని, ప్రతి పేదకు న్యాయం జరుగుతుందని, ఒక్క రూపాయల కూడా ఇవ్వకుండా యువకులకు ఉద్యోగాలు



ఇప్పిస్తానని అన్నారు. అంతకు ముందు హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు తదితరులున్నారు.

# స్వచ్ఛమైన తన పాలన కావాలా... అవినీతి, గుండాల రాజ్యం కావాలా

**- రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం ప్రజలు ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించాలని, స్వచ్ఛమైన తన పాలన కావాలా... అవినీతి, గుండాల రాజ్యం కావాలో ఆలోచించుకొని ఓటు వేయాలని రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ అన్నారు. రామగుండం కార్పొరేషన్ 35, 36వ డివిజన్లలోని 5వ ఇంక్లయిన్ మండల అధ్యక్షుడు డేవిడ్ రాజు, డాక్టర్ మోహన్ బాబు అధ్యక్షతన విఠల్ నగర్, సిక్ ఆసుపత్రి, తిలక్ నగర్‌లో ప్రచారాన్ని మంగళవారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వచ్చాయంటే అందరూ మీ వద్దకు ఓట్లు అడగటానికి వస్తారని, కానీ ఓటు వేసే ముందు అభ్యర్థుల విద్యర్హత, పని చేయగలడా, నిధులు సమకూర్చగలడా, అందరిని కలుపుకొని పోయే మనస_త్వం ఉందా అని చూడాలని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తీసుకు వచ్చిన 450 కోట్ల నిధులను కూడా ప్రస్తుత ఎమ్మెల్యే ఇప్పటి వరకు ఖర్చు చేయలేకపోయారని, ఈ ఐదు సంవత్సరాలలో రామగుండం అభివృద్ధిలో కుంటుపడిపోయిందని, తిరిగి మళ్లీ గెలుపొందాక రాష్ట్రంలో ఏ ప్రభుత్వం వచ్చినా ప్రతి సంక్షేమ పథకంను అర్హులైన ప్రతీ ఒక్కరికి అందేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సోమారపు అరుణ్ లావణ్య, మాజీ మేయర్ రాజమణి, కుసుమ, పంచశీల, రజనీ, ఖాను, మరిశెట్టి సాగర్, పిడుగు కృష్ణ, కోదాటి ప్రవీణ్, వడ్లూరి రవి, వీరన్న, బిక్షపతి, చంద్రశేఖర్ గౌడ్, సురేష్, రాయలింగు, పాశం రాజు, వీరేశం, సునీల్ తదితరులున్నారు.

# ఒక్క అవకాశం ఇస్తే... రామగుండంను అభివృద్ధి చేసి చూపిస్తా

**- రామగుండం బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి**

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఒక్క అవకాశం ఇస్తే... రామగుండంను అభివృద్ధి చేసి చూపిస్తానని రామగుండం బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి అన్నారు. రామగుండం కార్పొరేషన్ 20వ డివిజన్‌లోని రామగుండం రైల్వే స్టేషన్, శివాజీనగర్, అయోధ్య నగర్‌లలో ప్రజా ఆశీర్వాద యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిధులతోనే రామగుండం రైల్వే స్టేషన్ ఆధునీకరణతో అభివృద్ధి జరిగిందని అన్నారు. నరేంద్ర మోదీ దేశాన్ని ఎంతో గొప్పగా పాలిస్తున్నారని అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఉచిత రేషన్ పథకాన్ని మరో ఐదేళ్లు పొడగించారని అన్నారు. దీని ద్వారా సుమారుగా 80 కోట్ల మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. రామగుండంలో బిజెపిని గెలిపిస్తే రైల్వే స్టేషన్ సమీపంలో వ్యాపార సముదాయాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ అసెంబ్లీ ఎన్నికలలో సాధారణ మహిళగా బిజెపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# పేదలకు న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం



**- మంథని కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

ముత్తారం, ప్రభాతవార్త.

పేదలకు న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మంథని కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం ముత్తారం మండల కేంద్రం లోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు పూసాల సంఘం అధ్యక్షుడు ముదురుకోళ్ల నగేష్, మధురకవి శ్రీనివాస్, తాడూరి శ్రీదర్, మధురకవి విష్ణు, కొండ రాకేష్‌లు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని, తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని అన్నారు. తెలంగాణ ప్రజలు కూడా బిఆర్ఎస్ పాలనతో విసిగిపోయారని, సంక్షేమం, అభివృద్ధి చేసే కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతున్నారని, ఈ సారి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మంథనిలో కాంగ్రెస్‌కు ఈ సారి భారీ మెజారిటీ అందించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ తూటి రజిత రఫీ, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు అనుము సమ్మయ్య, సోషల్ మీడియా అధ్యక్షులు కోల విజయ్ గౌడ్, నాయకులు జక్కుల రమేష్, గుడి రాములు, మల్యాల బాలు, వెల్పుల సాయి, తమ్మిశెట్టి నవీన్ తదితరులున్నారు.

# మంగళవారం మూడు నామినేషన్ల స్వీకరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం అసెంబ్లీ నియోజక వర్గంలో మంగళవారం రోజు 3 నామినేషన్లు స్వీకరించినట్లు రామగుండం రిటర్నింగ్ అధికారి జె.అరుణశ్రీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం నియోజక వర్గ పరిధిలో స్వతంత్ర అభ్యర్థి పరువెల్లి జీవన్ రావు, న్యూఇండియా పార్టీ తరుపున వేముల అశోక్, బహుజన్ సమాజ్ పార్టీ తరుపున అంబటి నరేష్ యాదవ్‌లు నామినేషన్ దాఖలు చేశారని ఆమె తెలిపారు.

# కాంగ్రెస్ యువకుల చేరిక

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పదండి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో యైటింక్లయిన్‌కాలనీకి చెందిన యువకులు కాంగ్రెస్‌లో చేరారు. యువకులు గొడిసెల రాజేందర్, ఐరవంతి క్రాంతి కుమార్, కుమార్, సతీష్, విజయ్, చంటి, ఐలు మహేష్, ఆష్రఫ్, సంతోష్‌లు కాంగ్రెస్‌లో చేరగా, వారికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ రామగుండంలో కాంగ్రెస్ జెండాను ఎగురవేసేలా కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు.

# కారు గుర్తుకే ఓటేద్దాం... బిఆర్ఎస్‌ను గెలిపిద్దాం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే తెలంగాణ సమగ్రంగా అభివృద్ధి చెందిందని, కారు గుర్తుకే ఓటేద్దాం... బిఆర్ఎస్‌ను గెలిపిద్దామని 18వ డివిజన్ కార్పొరేటర్ బాదె అంజలీ దేవి, పట్టణ అధ్యక్షుడు మేడి సదానందం, 15వ డివిజన్ ఇన్‌ఛార్జి గగులోత్ కుమార్ నాయక్‌లు పిలుపునిచ్చారు. మంగళవారం సింగరేణి స్కూల్ వివేక నందా విగ్రహం వద్ద నుంచి డప్పుచప్పుళ్లతో భారీ ర్యాలీగా బయలు దేరి, 15వ డివిజన్‌లోని రాజీవ్ నగర్ తండా, గణేష్ నగర్ మీదుగా 18వ డివిజన్‌లోని ఎస్సీ కాలనీ, గౌండ్లవాడ, ఇందిరానగర్, హనుమాన్ నగర్ మీదుగా ర్యాలీ నిర్వహిస్తూ, ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన 9 ఏళ్లలో కెసిఆర్ పాలనలో జరిగిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గుర్తించి కారు గుర్తుకు ఓటు వేసి కోరుకంటి చందర్‌ను గెలిపించవాలని కోరారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కెసిఆర్ పాలన సాగిస్తున్నారని అన్నారు. కష్ట సుఖాల్లో పాల్పంచుకొని అనునిత్యం మనకు అండగా నిలిచిన నేత కోరుకంటి చందర్ అని, మళ్లీ ఆయనను ఆశీర్వదించి రెండవ సారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోండ్ర స్టాలిన్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు విజయ చంద్రశేఖర్, దాసరి శ్రీనివాస్, దాసరి బాలరాజు, గుడెల్లి రాంచందర్, సారయ్య నాయక్, పులి రాకేష్ తదితరులున్నారు

# మేడిగడ్డను సందర్శించిన ప్రజా సంఘాల నేతలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

మేడిగడ్డ ప్రాజెక్ట్ పిల్లర్ కుంగిపోవడంతో ప్రజా సంఘాల నాయకులు మంగళవారం ఆ ప్రాంతాన్ని సందర్శించినట్లు తెలిపారు. మేడిగడ్డ ప్రాజెక్ట్‌ను సందర్శించేందుకు సిరివంచ తాలుకా, వడిగం బ్యారేజీ ప్రారంభం ప్రాంతంలోనే తెలంగాణ పోలీసులను ఏర్పాటు చేయడం హేయమైన చర్యని, చేసిన తప్పులను కప్పి పుచ్చుకోవడానికి పోలీసులను వాడుకోవడం సిగ్గు మాలిన చర్యని అన్నారు. తెలంగాణ ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. సందర్శించిన వారిలో నాయకులు మార్వాడి సుదర్శన్, బాలసాని రాజన్న, సిరిపతి రాజగోపాల్, బండారి రాజలింగం తదితరులున్నారు.

# ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు పాటించాలి

**అధికారులు విధులను సక్రమంగా నిర్వహించాలి. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

భారత ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను పాటిస్తూ అసెంబ్లీ ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు.మంగళవారం బిఆర్‌కె భవన్ నుండి ఎన్నికల పరిశీలకులు అజయ్ వి.నాయక్,దీవక్ మిశ్రా,ఆర్.బాలకృష్ణ,డిజిపి అంజనీకుమార్,రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అదికారులు,కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియ ముగిసిన తర్వాత పోటీలో ఉండే అభ్యర్థుల సంఖ్య అధారంగా అవసరమైన మేర ఈవిఎం యంత్రాలు సర్దుబాటు చేయాల్సి ఉంటుందని,అవసరమైతే అదనపు బ్యాలెట్ యూనిట్లను,జిల్లాకు అందించడం జరుగుతుందని,నవంబర్ 18న రెండవ దశ ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.పెండింగ్ ఓటరు నమోదు ధరఖాస్తులను మూడు రోజుల వ్యవధిలో పరిష్కరించాలని అన్నారు.ఎన్నికల తనిఖీలలో నగదు,బంగారం,ఇతర ఆభరణాలు జప్తు చేసే సమయంలో ఈఎస్ఎంఎస్ యాప్‌లో క్షేత్రస్థాయిలో వెంటనే నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎన్నికల ప్రచారం సంబంధించి సమావేశాలు,సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు,అభ్యర్థుల నుంచి వచ్చే ధరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు.జిల్లాలో ఓటర్ స్లిప్పులు త్వరగా ముద్రించి పంపిణీ చేసే విధంగా కార్యాచరణ రూపొందించాలన్నారు.ఓటరు స్లిప్పుల పంపిణీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగిసిన వెంటనే ప్రారంభించాలని,జిల్లాలో ఒక నోడల్ అధికారిని నియమించి ప్రతిరోజు ఓటర్ స్లిప్పుల పంపిణీపై సమీక్ష నిర్వహించాలని అన్నారు.గతంలో తక్కువ పోలింగ్ నమోదైన పోలింగ్ కేంద్రాలపై అధిక దృష్టి సారించి పోలింగ్ శాతం పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ సి విజిల్ యాప్ మరింత పాపులరైజ్ చేయాలని సమయానుకూలంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.ఎన్నికల నిర్వహణపై అందిన ఫిర్యాదులను స్పష్టమైన సమాచారాన్ని ధరఖాస్తుదారునికి అందించాలని అన్నారు.ఎస్ఎస్‌టి ఎఫ్ఎస్‌టి ఇతర టీంలకు సంబంధించిన సమాచారాన్ని క్రోడీకరిస్తూ ఆప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రతి ఒక్క ఉద్యోగి ఎన్నికల నిర్వహణలో విధులు నిర్వహిస్తున్న వారికి ఓట హక్కు కల్పించేందుకు ఫారం-12 ద్వారా సమాచారాన్ని అందించి నోడల్ అధికారులకు అందజేయాలిని పేర్కొన్నారు.అబ్సేంటి ఓటర్లకు 12 డి ఫారం ద్వారా ఓటు హక్కు కల్పించాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్,అదనపు కలెక్టర్,బిఎస్ లత,వివిధ శాఖల అధికారులు,నోడల్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.





# చొప్పదండి వార్త



## ప్రజలతో నాది కుటుంబ బంధం

**ప్రతి పల్లె... నా సొంత ఊరే...**



**వేములవాడ, ప్రభాతవార్త.**

ప్రజలతో తనది రాజకీయ బంధం కాదని, కుటుంబ బంధం అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ అన్నారు. ర్యాలీ అనంతరం వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. నియోజక వర్గంలోని ప్రతి పల్లె నా సొంత ఊరే అన్నారు. ప్రజల ఆకాంక్షలు, అవసరాల తెలిసిన తాను అన్ని వేళలో మీకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తూ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, దీనికి నాంది వేములవాడలో జరగాలని, వేములవాడ నియోజక వర్గ ప్రజలు కోరుకుంటున్నారని అనానరు. మీరు వేసే ఓటు కెసిఆర్ కుటుంబం బాగు పడటానికి వేస్తారా... మీ కుటుంబం బాగు పడటానికి వేస్తారా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మీ పిల్లల భవిష్యత్‌కు వేసినట్లేనని పేర్కొన్నారు. ఒక్కసారి తనకు అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని ప్రజలను వేడుకున్నారు. వేములవాడ ప్రజలు అంగట్లో పశువులు అనుకుంటున్నారని, డబ్బులిస్తే ఓట్లు వేస్తారని భావిస్తున్నారని, కానీ వేములవాడ ప్రజలు పులి పిల్లలు అని మాట్లాడారు. కోట్ల రూపాయలు వెదజల్లి ఎన్నికల్లో గెలవాలనుకుంటున్నారని, అలాంటి పార్టీలకు ప్రజలు బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



**వేములవాడ, ప్రభాతవార్త.**

వేములవాడ కాంగ్రెస్ పార్టీలో చేరికలు ఊపందుకున్నాయి. మంగళవారం వేములవాడ పట్టణానికి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీర్ మహ్మద్, మాజీ కౌన్సెలర్ కూరగాయల శ్రీశైలం, మాజీ ఎంపిటిసి కోయినేని శ్రీనివాస్, రాజరాజేశ్వర స్వామి దేవస్థాన మాజీ ధర్మకర్త తాటికొండ వాణి పవన్, చిలుక దేవరాజు, తోగారి రాజు, అరికెల సతీష్, నక్క రాజు, ఎండి.రజాక్, కుసం మధు, ఆర్యవైశ్య నాయకులు నూకల శ్రీనివాస్, ఎర్ర శ్రీనివాస్, బిక్కుమల్ల రాజు, కోటగిరి రాజేందర్, గంప గోపాల్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో వేములవాడకాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ సమక్షంలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా వివిధ పార్టీలలో పని చేసి, ప్రస్తుత వివిధ హోదాల్లో ఉన్న వారు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, పదవులకు రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభ పరిణామం అని అన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో బిసి బిడ్డ, పేదల నాయకుడిగా తనను భారీ మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు.

## వేములవాడలో గోలి గెలుపు ఏకపక్షమే

**ప్రచారంలో దూసుకుపోతున్న బిఎస్‌పి అభ్యర్థి గోలి మోహన్**
**బిజెపిలో, కాంగ్రెస్, బిఆర్ఎస్‌లో సమన్వయ లోపం**
**ఏనుగు ఎక్కుతున్న ప్రతిపక్ష పార్టీల నేతలు**
**అందరినీ కలుపుకొని రెట్టింపు ఉత్సాహంతో ప్రజల్లోకి గోలి**
**స్వచ్ఛందంగా మద్ధతు తెలుపుతున్న ప్రజలు**

**వేములవాడ, ప్రభాతవార్త.**

అసెంబ్లీ ఎన్నికల్లో వేములవాడ నియోజక వర్గం నుంచి బిఎస్‌పి అభ్యర్థి గెలుపు ఏకపక్షమే కాబోతున్నది. ఈ నియోజక వర్గంలో పరిస్థితులు అలాగే ఉన్నాయి. ఇప్పటికే బిఎస్‌పి పార్టీ తరుపున వేములవాడ నియోజక వర్గం నుంచి పోటీలో ఉన్న గోలి మోహన్ ప్రచారంలో జోరు పెంచారు. అందులో భాగంగా పలు ప్రచార రథాలు ఏర్పాటు చేయడంతోపాటు నియోజక వర్గంలోని ప్రతి ఊరు వాడలో ప్రచారం జోరుగా సాగుతున్నది. అందులో భాగంగా అభ్యర్థి ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. ఈ నియోజక వర్గంలో 1,68,017 ఓటర్లు ఉండగా, అందులో 80,954 మంది పురుష ఓటర్లు, 80,060 మహిళా ఓటర్లు ఉన్నారు. లటక్ష 68వేల పైచిలుకు ఓటర్లు ఉన్నప్పటికీ వారిలో సింహా భాగం కూడా బీఎస్‌పి పార్టీకే ఓట్లు వేయాలన్న ఆకాంక్షతోనే ఉన్నట్లు స్థానిక ప్రజలు, బిఎస్‌పి నాయకులు, క్యాడర్ తమ అభిప్రాయాలను వెల్లి బుచ్చుతున్నారు. పైగా వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బిఎస్‌పి పార్టీ అభ్యర్థి కాకుండా బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి వంటి ఇతర పార్టీల అభ్యర్థులు గెలిస్తే అభివృద్ధి శూన్యమనే భావనలో ప్రజలు ఉన్నారు.

**బిఎస్‌పి అభ్యర్థి గెలుపు తథ్యం**

వేములవాడ నియోజక వర్గంలో బిఎస్‌పి పార్టీ అభ్యర్థి గెలుపు ఏక పక్షమే. అందుకోసం ప్రచార జోరు, వ్యూహాలతో ముందుకు సాగుతున్నారు. అభ్యర్థి గోలి మోహన్ నియోజక వర్గంలో ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. వేములవాడ పట్టణ పరిధిలో అన్ని వార్డుల్లో బిఎస్‌పి అభ్యర్థి గెలుపు ఏకపక్షమే కాబోతున్నదని, ఇందుకు ఆయన ఆశయాలే గెలుపునకు దోహద పడుతాయని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.



## పోలీసులా....కార్యకర్తలా

**ప్రభాతవార్త ఖమ్మం నవంబర్ 7:**

రాజకీయాలకతీతంగా ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే అధికార పార్టీకి కార్యకర్తలా వ్యవహరిస్తూ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ యువకుడిని బెదిరించి బైండోవర్ కేసు పేరుతో స్టేషన్‌కు తీసుకువెళ్లి రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని ఖమ్మం వన్‌టౌన్ సిఐ స్వామి తీరుపై మాజీ మంత్రి కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఖమ్మం వన్‌టౌన్ ప్రాంతానికి చెందిన 41వ డివిజన్ కాంగ్రెస్ కార్యకర్త సాబీర్ పై పోలీసులు దుర్భాషలాడారని సమాచారం తెలుసుకున్న యుగంధర్ అక్కడికి చేరుకుని సంఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఎదుట మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన మైనారిటీ యువకుడు దివ్యాంగుడు కావడంతో నాలుక కోస్తామని వికలాంగత్వాన్ని అవమానించడం ఏంటని యుగంధర్ ప్రశ్నించారు. నీకు కాలే సక్రమంగా లేదని స్టేషన్‌కు పిలిపించి గంజాయి కేసు రౌడీ షీట్ కేసుల్లో ఇరికిస్తామని బెదిరించడంతో భయపడిన మైనారిటీ యువకులు తమకు న్యాయం చేయాలంటూ తనను కలవడంతో తాను అన్ని కోణాల్లో సిఐ తొందరపాటు చర్యను తీవ్రంగా ఖండిస్తు చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని మైనారిటీ యువకులను కేసుల పేరుతో వేదిస్తే ఇలాంటి ఆటలు సాగవని యుగంధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జావీద్, ఆశ్రిత్, సాదు, కార్పొరేటర్లు చావా నారాయణరావు, కమర్తపు మురళి ఆ ప్రాంత ముస్లిం మైనారిటీ యువకులు పాల్గొన్నారు.

## నామినేషన్ కార్యక్రమానికి భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**చందుర్తి, ప్రభాతవార్త :** వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్ మంగళవారం నామినేషన్ వేయగా, ఈ నామినేషన్ కార్యక్రమానికి చందుర్తి మండలం నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, జడ్పిటిసి నాగం కుమార్ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాల ద్వారా 20 గ్రామాల నుంచి 2వేల మంది కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వేములవాడకు తరలివెళ్లారు. మర్రిగడ్డ గ్రామం నుంచి కార్యకర్తలు ర్యాలీగా వేములవాడకు తరలివెళ్లి నామినేషన్ ప్రక్రియలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి

– నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నవీన్

చందుర్తి, ప్రభాతవార్త.

వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ రామగుండం నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు న్యాత నవీన్ అన్నారు. చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో పదవ వార్డులో మంగళవారం ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చేసే అభివృద్ధి పనుల గురించి వివరించారు. పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే పార్టీ అధిష్ఠానం ఇచ్చినటువంటి ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, మహాలక్ష్మి, రైతు భరోసా, యువ వికాసం, చేయూత ఈ ఆరు హామీలను ప్రతి ఇంటికి అందించేలా కృషి చేస్తామని అన్నారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్‌ను హస్తం గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారాన్ని ఒక కష్టంలా కాకుండా ఇష్టంలా భావించి మరింత ముమ్మరంగా ప్రచారం



చేసి పార్టీ ఇచ్చినటువంటి హామీలను ప్రతి గడప గడపకు చేరవేసేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఏనుగుల లచ్చి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బుర్ర వెంకటి గౌడ్, గ్రామ యువజన శాఖ అధ్యక్షులు పుల్లపు ఇసాక్, మాజీ ఎంపిటిసి ముస్కు పద్మ మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కట్కం మల్లేశం, వడ్డెర సంఘం అధ్యక్షులు పల్లపు రాజయ్య, పల్లపు రాజు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి

– డీఎస్పీ ఉదయ్ రెడ్డి – సాయుధ బలగాలతో తంగళ్ళపల్లిలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలంలోని కెసిఆర్ నగర్, ఇందిరమ్మ కాలనీ, ఒగులాపూర్, రాళ్లపేట, మండేపల్లి, తంగళ్ళపల్లి గ్రామాలలో మంగళవారం ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ దళ బలగాలతో పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించగా, సిఐ సదన్ కుమార్, డిఎస్పి ఉదయ్ రెడ్డిలు పోలీసు కవాతులో పాల్గొని మాట్లాడారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు గ్రామాల్లో పోలీసు కవాతు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు, ప్రజలకు మనో ధైర్యాన్ని కల్పించడానికి ఈ



కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో కేంద్ర సాయుధ బలగాలు కీలక పాత్ర పోషిస్తాయని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను బిఎస్ఎఫ్ బలగాలు విధులు నిర్వహిస్తుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు, సాయుధ బలగాలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 60 గ్యారెంటీలు పెట్టినా ప్రజలు నమ్మరు

– అభివృద్ధి ప్రదాత కెటిఆర్‌ను ప్రజలు లక్ష మెజారిటీతో గెలిపించాలి
– మాజీ జడ్పిటిసి, ఎంపిటిసి కోడి అంతయ్య

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఆరవ వార్డులో బిఆర్ఎస్ నాయకులు ఇంటింటా తిరుగుతూ మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ 60 గ్యారెంటీలు పెట్టినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. ఉరిసాలగా ఉన్న సిరిసిల్లను సిరుల సిరిసిల్లగా మార్చిన ఘనత కెటిఆర్‌దేనని అన్నారు. వేల కోట్లతో సిరిసిల్లను అభివృద్ధి చేసిన కెటిఆర్‌కు ప్రజలు లక్ష మెజారిటీ ఇవ్వాలని తెలిపారు. ఏ ఇంటి గడప తట్టిన మంత్రి కెటిఆర్‌కే మా ఓటు వేస్తామని ఓటర్లు తెలుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పడగల మానస, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగు మామిడి వెంకట రమణా రెడ్డి, ఉప సర్పంచ్ పెద్దూరి తిరుపతి, ఎఎంసి డైరెక్టర్ రోజా, గ్రామ శాఖ అధ్యక్షుడు బండి జగన్, తోకల రవి, నవీన్ రెడ్డి, మల్లి కార్జున్, హమీద్, అనిల్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# కెటిఆర్‌కు తంగళ్ళపల్లి ట్రాక్టర్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు

– బిఆర్ఎస్ నేత బొల్లి రాంమోహన్ సమక్షంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయులు చీటి నర్సింగ రావుకు ఏకగ్రీవ తీర్మాణం అందజేత

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న సిరిసిల్ల అభివృద్ధి ప్రదాత మంత్రి కెటిఆర్‌కు సంపూర్ణ మద్దతు పలుకుతూ మంగళవారం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొల్లి రాంమోహన్ సమక్షంలో ఏక గ్రీవ తీర్మాణం చేసి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగ రావుకు తీర్మాణం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్‌కు సంపూర్ణ మద్దతు పలుకుతూ, లక్షకు పైగా మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేస్తామని ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. కెటిఆర్‌తోనే అభివృద్ధి, సమస్యల పరిష్కారం అవుతాయన్న నమ్మకంతో ఏకగ్రీవ తీర్మాణం చేసినట్లు ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. కెటిఆర్‌కు ఏకగ్రీవ తీర్మాణం చేసిన ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులను బిఆర్ఎస్ నేతలు చీటి నర్సింగ రావు, బొల్లి రాంమోహన్‌లు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు, ఓనర్లు, డ్రైవర్లు తదితరులున్నారు.

# ఇంటింటా ప్రచారం నిర్వహించిన చల్మెడ సతీమణి

వేములవాడ, ప్రభాతవార్త.

గడప గడపకు గులాబీ జెండా కార్యక్రమంలో భాగంగా బుధవారం వేములవాడ పట్టణంలోని 23వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహా రావు సతీమణి సునీల ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ రామ తీర్థపు మాధవి రాజులతో కలిసి వార్డులోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ, మహిళా సోదరీమణులకు బొట్టు పెట్టి, కారు గుర్తుకు ఓటు వేసి చల్మెడను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. వారి వెంట కౌన్సిలర్లు జడల లక్ష్మి శ్రీనివాస్, కందుల శ్రీలత క్రాంతి, నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి చందు, నాయకులు గూడూరి మధు, అక్రమ్, బాబా, వెంకట్ రెడ్డి తదితరులున్నారు.



వేములవాడ వార్త

# వేములవాడ బిజెపి అభ్యర్థిగా తుల ఉమ

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ అసెంబ్లీ నియోజక వర్గ బిజెపి అభ్యర్థిగా తుల ఉమను నియమించారు. మంగళవారం 12 మంది అభ్యర్థులతో కూడిన తుది జాబితాను విడుదల చేశారు. ఈ జాబితాలో తుల ఉమను వేములవాడ బిజెపి అభ్యర్థిగా ప్రకటిస్తూ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. తుల ఉమను బిజెపి అభ్యర్థిగా కేటాయించడంతో బిజెపి శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు.

# నామినేషన్ వేసిన కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.




వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ ముందు రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకొని స్వామి వారిని దర్శించుకున్నారు. పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ నుంచి ఉప్పుగడ్డ సుభాష్ నగర్ పోలీస్ స్టేషన్ మీదుగా వేలాది మందితో ర్యాలీగా వచ్చి నామినేషన్ వేశారు. ర్యాలీ సందర్భంగా రోడ్లన్నీ జనసంద్రంగా మారాయి.

# చేయి గుర్తుకు ఓటు వేసి మహేందర్ రెడ్డిని గెలిపించాలి

– కాంగ్రెస్ సీనియర్ నాయకులు వైద్య శివ ప్రసాద్

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ, కేకే మహేందర్ రెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శివ ప్రసాద్ మాట్లాడుతూ సిరిసిల్ల టికెట్‌ను మహేందర్ రెడ్డికి కేటాయించిన కాంగ్రెస్ అధినాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. స్థానికంగా అందుబాటులో ఉండే నాయకుడు కేకే మహేందర్ రెడ్డిని చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని పేర్కొన్నారు. ఈ సారి ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల నరసింగం, మచ్చ శ్రీనివాస్, కొత్త రవీందర్, బాలసాని శ్రీనివాస్, గుగ్గిళ్ల శ్రీకాంత్, కటకం రాజు, రాపల్లి ఆనందం, సామల రమేష్, సుద్దాల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, ఆరెపల్లి బాలు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# కెకెకు టిక్కెట్ కేటాయింపుపై కాంగ్రెస్ నాయకుల సంబరాలు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా కెకె మహేందర్‌రెడ్డికి టిక్కెట్ కేటాయించడాన్ని హర్షిస్తు కాంగ్రెస్ నాయకులు మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్ ఆధ్వర్యంలో గంభీరావుపేట మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం ఎదుల టపాపులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం తథ్యమన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో దొర అహంకార పాలనకు చమరగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయాని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో పోరాడి ప్రజా పోరాటాలు కొనసాగించిన ప్రజానాయకులు స్థానికుడైన కెకె మహేందర్‌రెడ్డికి సిరిసిల్ల నియోజకవర్గ ప్రజలు పట్టం కట్టడానికి కంకణం కట్టుకున్నారన్నారు. కెటిఆర్‌ను ఓడించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలంతా కార్యోన్ముఖులై 26 రోజులు కంకణబద్దులై పనిచేసి ప్రతి గడపగడపకు తెలంగాణ తల్లి సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకేళ్లి కెకె గెలుపుకు కృషి చేయాలని కోరారు.



కార్యక్రమంలో ఎంపీటీసీ పర్శరాములు, జిల్లా కార్యదర్శి రామచంద్రారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు పంతం సురేష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు యేదులు, పట్టణశాఖ అధ్యక్షుడు పాపగారి రాజు, ఓరుగంటి నర్సింలు, కొక్కు రాజరాం, అంజాగౌడ్, తిరుపతిరెడ్డి, గంగాధర్‌గౌడ్, ఎడబోయిన ప్రభాకర్, మహేష్, రాజిరెడ్డి, కృష్ణమూర్తి, గుడికాడి కుమార్, రాఘవేందర్‌రెడ్డి, నుసురత్, ఇక్బాల్, తాహేర్, అప్సర్, అద్నాన్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## భారీ మెజార్టీతో గెలిపిచండి కల్వకుంట్ల సంజయ్

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:*

మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామంలో కోరుట్ల బిఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కి బైక్ ర్యాలీతో బిఆర్ఎస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామ శివారులో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎన్నో పథకాలు చేపట్టి ముందుకు తీసుకెళ్ళుతుందన్నారు. ఈ ఎన్నికల్లో రాబోయేది బిఆర్ఎస్ ప్రభ్వుతమేనాని భారీ మెజార్టీతో గెలిపించండని కల్వకుంట్ల సంజయ్ అన్నారు. స్థానికంగా ప్రజల్లో ఉన్న నాయకునికి ఓటు వేసి గెలింపించాలన్నారు.ఎందరో ఎన్నికల సమాయంలో వస్తుంటారు పోతుంటారు. ప్రజలకు అందుబాటులో ఉంటు ప్రజల సమస్యలను పరిష్కరిస్తాన్నారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీలో చేరిన గంగపుత్ర,శివసేన,అంబేద్కర్ యూత్‌లు పలు పార్టీ కార్యకర్తలకు గులాబి కుండువాలు కప్పి స్వాగతించారు.ఈకార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ,రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్,మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్,పీఎసీఎస్ చైర్మెన్,బండి భూమయ్య,నాయకులు నాగులపెల్లి జైరెడ్డి,తుమ్మనపెల్లి ప్రకాష్,నూతిపెల్లి ముత్తయ్య,మారుతి,సురేష్,రాజన్న,వినోద్,గోవర్థన్,అసీమ్,అయా గ్రామాల సర్పంచులు,ఎంపిటీసీలు,పీఎసీఎస్ చైర్మెన్‌లు,యువకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం సాధ్యం

## కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

కాంగ్రెస్ పార్టీతోనే బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అభివృద్ధి చేయడం సాధ్యం అని మానకొండూరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఎరుడాపల్లి, అర్కండ్ల, ముత్తారం, కేశవపట్నం గ్రామాల్లో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించి రోడ్డు షోలు నిర్వహించారు. ముత్తారం గ్రామంలో గన్నేరువరం మండలం నుండి వచ్చిన వివిధ గ్రామాల కార్యకర్తలు సుమారు 100 మంది కార్యకర్తలు వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... రైతులకు విద్యుత్ భారం కావద్దని వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉచిత విద్యుత్ ప్రవేశపెట్టారని, పరిశ్రమలకు కరెంటు కోత పెట్టి వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందజేశామని అన్నారు. రసమయి బాలకిషన్ ఈ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులను చేపట్టలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రెండు లక్షల ఉద్యోగాలను భర్తి చేస్తామని, ఉద్యోగాల భర్తీ కొరకు ప్రతి సంవత్సరం క్యాలెండర్ విడుదల చేస్తామని తెలిపారు. మహిళలకు నెలకు రూ. 2500 పెన్షన్ ఇస్తుందని తెలిపారు.



నియోజకవర్గంలో ప్రజల మధ్యలో ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఈనెల 30న కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని వేడుకున్నారు. కవ్వంపల్లి సత్యనారాయణ సతీమణి డాక్టర్ అనురాధ మాట్లాడుతూ... గత 14 సంవత్సరాల నుండి మేము రాజకీయంలో ఉండి రెండుసార్లు ఓటమి చూశామని, అయినా ప్రజల మధ్యలోనే ఉండి ప్రజలకు సేవలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే 1200 ఉన్న గ్యాస్ సిలిండర్ 500లకే అందిస్తుందని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ప్రజలకు ఎలాంటి వైద్య సదుపాయాలైన మా నుండి తప్పక అందుతుందన్నారు. మాజీ జడ్పిటిసి బ్రతికి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... గత 25 సంవత్సరముల నుండి కవ్వంపల్లి దంపతులు నియోజకవర్గంలో వైద్య సేవలు అందిస్తున్నారని మీకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి చేస్తారన్నారు. మీరు తప్పకుండా చేతి గుర్తుకు ఓటు వేసి కవ్వంపల్లి గెలిపిస్తారని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనురాధ, మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బసవయ్య, నాయకులు కల్లెపల్లి రాజయ్య, గట్టు తిరుపతి జనగం శ్రీనివాస్ గౌడ్, జనగాం రాజయ్య గౌడ్, దుర్గపు తిరుపతి, కీసర వెంకటేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ప్రచారం నిర్వహించిన జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు గ్రామంలో సోమవారం బిజెపి పార్టీ అభ్యర్థి ఆరెపల్లి మోహన్ మద్ధతుగా ఇంటి ఇంటికి ప్రచారం జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి ఇంటింటికి వెళ్ళి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న అభివృద్ధి పథకాలను వివరించి పువ్వు గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, బిజెపి మండల ఉపాధ్యక్షులు సుధగోని శ్రీనివాస్ గౌడ్, జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు ఇంద్రాసేనా రెడ్డి, వార్డు సభ్యులు మాడ చొక్కారెడ్డి, బూత్ అధ్యక్షులు పైడిపల్లి సదానందం, రామగిరి సంపత్, కోరెం ఆదిరెడ్డి, బిజెవైఎం మండల ఉపాధ్యక్షులు నూనె కొండల్ రెడ్డి, ఓబిసి మోర్చా మండల ఉపాధ్యక్షులు మడ్డి సంతోష్, గొల్లపల్లి శ్రీనివాస్, అంబాల సురేష్, కోడూరి నరేష్, మోరే సమ్మయ్య, కత్తరమల్ల సంజీవ్, మడుగుల వెంకట్ రెడ్డి, క్యదరి, కుమారస్వామి, బోడ అనిల్, హరి, ప్రితం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓదెల సబ్ స్టేషన్ లో నవంబర్ 9న విద్యుత్ వినియోగదారుల సదస్సు

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల 33/11 కెవి సబ్ స్టేషన్ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు (విద్యుత్ వినియోగదారుల సదస్సు) ఈనెల 9న ఏర్పరిచినట్లు టిఎస్ఎన్‌పిడిసిఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్ ఎన్‌వి. వేణుగోపాల్ చారీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు మార్చుటం, వోల్టేజీ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చుడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు, వాడకాని కన్న హెచ్చు మొత్తంలో గల బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారులు వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు. ఈ ఫిర్యాదులు ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు స్వీకరించుబడునని అన్నారు. కావున ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాలతో పాటు జిల్లాలోని ఇతర మండలాల వినియోగదారులు సైతం పరిష్కారం పొందవచ్చునని తెలిపారు.



టిఎస్ఎన్‌పిడిసిఎల్ విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్ ఎన్‌వి. వేణుగోపాల్ చారీ, టెక్నికల్ మెంబర్ కె. తిరుమల్ రావు, ఫైనాన్స్ మెంబర్ ఆర్. చరణ్ దాస్, ఇండిపెండెంట్ మెంబర్ ఎన్. నరేందర్ లు కోరారు.

## నేత్రదాత నోముల అన్వేష్ సంస్మరణ సభ

*ఓదెల, ప్రభాత వార్త:*

నేత్రదాత నోముల అన్వేష్ సంస్మరణ సభను వారి స్వగృహం మడక గ్రామంలో సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన బంధుమిత్రులకు అవయవ, శరీర దానంపై పూర్తి అవగాహన కల్పించారు. నేత్రదాత తండ్రి రాజు, తల్లి స్వరూప, బాబాయ్ రవి, నానమ్మ సువర్ణ ముఖ్య అతిధిగా పాల్గొన్న నోముల శ్రీనివాస్ రెడ్డి, లయన్స్ క్లబ్ సుల్తానాబాద్ చేతుల మీదుగా జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దాసరి శంకర్, క్యాతం మల్లేశం, మెరుగు సారంగంలు పాల్గొన్నారు. వీరిని ఫౌండేషన్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, వాసు, భీమనపల్లి పృథ్వీరాజ్, ఆడెపు సత్యనారాయణ, లయన్స్ క్లబ్ త్రివేది అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీపై అభిమానం

*చందుర్తి, ప్రభాతవార్త.*

చందుర్తి మండల కేంద్రానికి చెందిన పులి నారాయణ అనే యువకుడు కాంగ్రెస్ పార్టీపై అభిమానంతో పార్టీ జెండాల కలర్‌తో కూడిన బెలూన్లతో వేములవాడకు ద్విచక్ర వాహనంపై తరలివెళ్లారు. మంగళవారం వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆది శ్రీనివాస్ నామినేషన్ వేయగా, చందుర్తి నుంచి ద్విచ క్ర వాహన ర్యాలీ చేపట్టగా, పులి నారాయణ మూడు



రంగుల బెలూన్లతో వేములవాడకు తరలివెళ్లారు. నామినేషన్ కార్యక్రమంలో నారాయణ ఆకర్షణగా నిలిచారు.

## కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పోలు రాము

*తిమ్మాపూర్,ప్రభాత వార్త:*

తిమ్మాపూర్ మండల కేంద్రానికి చెందిన పోలు పోలు రామును కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అద్యక్షులు,మానకొండూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్ది డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఉత్తర్వులు అందజేశారు తన నియమాకానికి సహాకరించిన మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు మోరపల్లి రమణారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులుసుధగొని లక్ష్మీనారాయణ,జిల్లా కార్యదర్శి మామిడి అనిల్‌కుమార్,గంకిడి లక్ష్మారెడ్డి,గోగూరి నర్సింహారెడ్డి ప్రతి ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులను పశువుల్లా కొనుగోలు చేస్తున్న కాంగ్రెస్

**- మంథని నియోజకవర్గానికి మరిన్ని అభివృద్ధి పనులు కావాలి**

**- ప్రజా ఆశీర్వాద సభలో బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు**

మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులను కాంగ్రెస్ నాయకులు పశువుల్లా కొనుగోలు చేస్తున్నారని కుట్రలుకుతంత్రాలు చేసి డబ్బులు పంచి మళ్లీ గెలువాలని చూస్తున్నారని మంథని బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మదు అన్నారు. మంగళవారం మంథని పట్టణంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాదసభలో ముఖ్యమంత్రి కెసిఆర్ సమక్షంలో ఆయన మాట్లాడారు. మంథని నియోజకవర్గ ం ఎమ్మెల్యే గత 5 సంవత ్సరాల నుండి ఏ ఒక్క అభివృద్ధి పనులు చేయకుండా మాది ప్రభుత్వం లేదు అని తప్పించుకున్న వ్యక్తి నేడు డబ్బుల సంచులతో తిరుగుతున్నారని బిఆర్ఎష్ ప్రజప్రతినిధులను పశువుల్లా కొనుగోలు చేస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని కుట్రలు చేసిన ఎంతమంది ప్రజాప్రతినిధులను కొనుగోలు చేసినా ప్రజలు బిఆర్ఎస్ పార్టీవెంటే ఉన్నారని ఆయన అన్నారు. మంథని నియోజకవర్గ ం అభివృద్ధికి ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతో సహకారం అందించారని ఇక్కడ అనేక వంతెతనలు రోడ్లు మంజూరు చేసి ఈ ప్రాంత ప్రజలకు సౌకర్యం కల్పించారన్నారు. మోదేడు గ్రామానికి రూ.25కోట్లతో రోడ్డు సౌకర్యం కల్పించారని అదేవిధంగా ఓడేడ్, ఖమ్మంపల్లి, పెద్దంపేట వంతెనలు నిర్మాణం చేసుకోవటం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ ప్రాంత ప్రజల అవసరాల కోసం ఆరెంద గ్రామంవద్ద మానేరు నదిపైన ఒక వంతెన నిర్మాణం అదేవిధంగా మంథని మండలం పోతారం వద్ద గోదా వరినదిపైన లిఫ్టు మ హాదేవపూర్ ప్రాంతంలో గిరిజ నుల కోసం ఐటిడిఏ



కార్యాలయం, గుం జపడుగు, బొ ర్లగూడెంలను మండలాలుగా ఏర్పాటు చేయాలని మంథని నుండి పెద్దపల్లి వరకు నాలుగులైన్ల రహాదారి ఏర్పాటు చేయాలని అదేవిధంగా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వార ముంపుకు గురికాకుండా ఉండటానినకి కరకట ్టలను మరింత పటిష ్టం చేయాలని మంథని, మహాదేవపూర్‌లో పీజీ కళాశాలలు ఏర్పాటు చేయాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. మంథని నియోజకవర్గంలో తాను ఎన్నొ అభివృద్ధి కార్యక్రమాలు చేశారని తన తల్లి పేరుతో ఏర్పాటు చేసిన ట్రస్టు ద్వార అనేక సేవా కార్యక్రమాలు చేశామని ఇన్ని చేసినా తనపైన కా ంగ్రెస్ నాయకులు సోషల్‌మీడియా ద్వార అసత్య ప్రచారాలు చేస్తున్నారని ప్రజలు వాటిని నమ్మవద్దని ఆయన అన్నారు

# మంథని వార్త



## బిఎస్‌పి అభ్యర్థిగా చల్లా నారాయణరెడ్డి నామినేషన్ దాఖలు

మంథని - ప్రభాతవార్త




మంథని నియోజకర్గం బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్‌పి) అభ్యర్థిగా చల్లా నారాయణరెడ్డి మంగళవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈమేరకు ఆయన ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమ నాయక్‌కు ఆయన నామినేషన్ పత్రాలు అందించారు. అదేవిదంగా చల్లా నారాయణరెడ్డి సతీమణి చల్లా సుజాత సైతం బిఎస్‌పి పార్టీ నుండి నామినేషన్ దాఖలు చేశారు.

## సింగరేణి మనుగడ కోసం బిఆర్ఎస్ గెలిపించాలి

**- టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్ కార్మికులకు పిలుపు**

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి సంస్థ మనుగడ కోసం కార్మికులు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను గెలిపించాలని టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్ పిలుపునిచ్చారు. సింగరేణి కార్మికులు దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక హక్కులు, సౌకర్యాలు పొందుతున్నారని ఆయన తెలిపారు. సోమవారం రాత్రి గోదావరిఖని పట్టణంలోని టిబిజికెఎస్ కేంద్ర కార్యాలయంలో ఆయన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి కార్మికులకు దేశంలో ఏ పరిశ్రమలో లేని విధంగా లాభాలలో 32శాతం వాటా పంపిణీ చేశారని, ఇదంతా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చొరవతోనే జరిగిందని ఆయన పేర్కొన్నారు. అలాగే సింగరేణిలో ఆగిపోయిన వారసత్వ ఉద్యోగాలను ముఖ్యమంత్రి కెసిఆర్ అయ్యాక మొదలయ్యాయని ఆయన చెప్పారు. రాష్ట్రంలో కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక పేదరికం పోయిందని, పేదవారికి ఆర్థికంగా ఆదుకునే విధంగా అనేక పథకాలు ప్రవేశ పెట్టారని ఆయన తెలిపారు. రామగుండం ఎమెమల్యేగా బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి




చందర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ కెసిఆర్ చొరవ వల్ల సింగరేణి ప్రైవేటీకరణ ఆగిపోయిందని అన్నారు. వేలాది యువకులు వారసత్వ ఉద్యోగాలు పొందారని ఎమ్మెల్యే తెలిపారు. ఇంకా ఈ సభలో టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, రామగుండం నియోజక వరగ ఎన్నికల ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే నారదాసు లక్ష్మణ్ రావు, టిబిజికెఎస్ నాయకులు కనకం శ్యాంసన్, గంద్ర దామోదర్‌రావు, నూనె కొమురయ్య, మూల విజయారెడ్డి తదితరులున్నారు.

## క్యాంటీన్‌లో మ్యాన్ పవర్ సమస్యను వెంటనే తీర్చాలి

**- టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఓసిపి 3 క్యాంటీన్‌లో మ్యాన్ పవర్ కొరతతో నాణ్యమైన తిను బండారాలు చేయలేని పరిస్థితిలో కార్మికులకు సరిపడా టిఫిన్స్ సరఫరా చేయట్లేదని గత నెల రేటజుల లోటు సిబ్బందిని నియమించాలని మెనేజ్మెంట్‌కు విన్న వించిన నిర్లక్ష్యం వహిస్తుందని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షుడు అయిలి శ్రీనివాస్ అన్నారు. ఓసిపి 3 బేస్ ర్క్‌షాప్‌ను సందర్శించిన



సందర్భంగా కార్మికుల సమస్యలను ఆయన దృష్టికి కార్మికులు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాంటీన్ సమస్య పరిష్కారమయ్యే విధంగా యాజమాన్యంతో మాట్లాడుతానని, ఓసిపి 3 పిఓ కార్మికుల పట్లట మాట్లాడే పద్ధతిని మార్చుకోవాలని, లేకపోతే టిబిజికెఎస్ ఆధ్వర్యంలో పైఅధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ కార్యదర్శి కొంగర రవీందర్, బేస్ వర్క్‌షాప్ కార్యదర్శి ఆవునూరి రాజేశం, ఏరియా కార్యదర్శి కర్క శ్రీనివాస్, నాయకులు మామిడి తిరుపతి, చంద్రయ్య, జెల్ల కుమార్, నాయకులు మామిడి తిరుపతి, చంద్రయ్య, జెల్ల కుమార్, రాజేశం, రమేష్, అంజయ్య, శ్రీనివాస్, మధు, అనంత రాములు తదితరులున్నారు.

## ఆరు గ్యారెంటీలపై ఇంటింటి ప్రచారం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల కేంద్రంలో మాజీ జడ్పిటిసి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం ఆరు గ్యారెంటీలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతు భరోసా కింద ప్రతి రైతుకు రూ.15వేలు, కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు 12వేలు, వరి పంటకు 500 బోనస్, గృహ జ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇంటి పథకం కింద ఇంటి స్థలం, గృహ నిర్మాణానికి 5లక్షలు అందించనున్నారని, యువ వికాసం పథకం కింద ప్రతి విద్యార్థికి 5లక్షల విద్యా భరోసా కార్డు, చేయూత ఫించన్ కింద 4వేల రూపాయలకు పెంపు కల్పించనుందని తెలిపారు. మళ్లీ మంథనిలో కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు భారీ



మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ తూటి రజిత రఫీ, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చొప్పరి సదానందం, మాజీ ఎంపిపి జగన్మోహన్ రావు, గాదం శ్రీనివాస్ తదితరులున్నారు.

## మాజీ జడ్పిటిసి పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం పారుపల్లి పంచాయతీ పరిధి శాలగుండ్లపల్లికి చెందిన సంకూర్తుల విష్ణు ఇటీవల మరణించగా, మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు, మాజీ డైరెక్టర్ బుచ్చం రావు మంగళవారం మృ తుని కుటుంబాన్ని పం ామరి ్శంచారు. ముందుగా మృ తుని చిత్ర పటానికి పూల మాలలు వేసి



నివాళి అర్పించారు. కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట నాయకులు ఎడవేన సంపత్, చొప్పరి సంపత్, బోడ రత్నాకర్, ఎడవ కమలాకర్, ఎనుముల సురేష్, తొక్కు రాజేందర్, ఇనుముల ప్రదీప్, బోడ శ్రీను, దేవేందర్, ఎర్ర శ్రీనివాస్, పీక శంకర్, సంపత్, రాజారాం తదితరులున్నారు.

## కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

25వ డివిజన్ శారదానగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిఆర్ఎస్ నుంచి పెద్ద ఎత్తున సాగి సంతోష్ రావు తన అనుచరులతో కలిసి రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాజ్‌ఠాకూర్ మాట్లాడతూ ఒకప్పుడు ఉద్యోగాలు చేసుకోవడానికి వచ్చే వారు కానీ ఇప్పుడు వలస పోయే పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే ఇసుక దోపిడీ, బూడిద దోపిడీ చేస్తున్నారని అన్నారు. ప్రజా హితం కోసం మంచి పాలన తీసుకొస్తామని అన్నారు.



రామగుండం ప్రాంతాన్ని చీకటి కానివ్వమని, బి పవర్ ప్లాంట్‌ను కాపాకుంటామని అన ఆనరు. రామగుండం ప్రజలు నా కుటుంబ సభ్యులని, ఈ సారి తనను ఆశీర్వదించి, చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## దాసరి విజయ్ కుమార్ నియామకం

గోదావరిఖని, ప్రభాతవార్త.

యూత్ కాంగ్రెస్ రామగుండం నియోజక వర్గ అధ్యక్షులుగా దాసరి విజయ్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేతుల మీదుగా ఆయన నియామకపు ఉత్తర్వులు అందుకున్నారు. తన నియామకానికి సహకరించిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, కాం గ్రెస్‌జిల్లా అధ్యక్షుడు మక ్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు ఈ సందర్భ ంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రతిపక్షాల హామీలు నమ్మి మోసపోవద్దు

**- అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి - సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**పెగడపల్లి - ప్రభాతవార్త :** ప్రతిపక్షాల హామీలు నమ్మి మోసపోవద్దని, ఆరుసార్లు ఆశీర్వదించి అసెంబ్లీకి పంపినందుకు ధర్మపురి నియోజకవర్గాన్ని మంత్రిగా అన్నివిధాలా అభివృద్ధి చేశానని, మరోసారి ఆశీర్వదిస్తే అంతకుమించిన అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని, రాబోయే శాసన సభ ఎన్నికలలో బిఆర్ఎస్‌ను మంచి మెజార్టీ అందించి తనను ఆశీర్వదించాలని మంత్రి, ధర్మపురి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండలంలోని ఐతుపల్లి, నందగిరి, నామాపూర్, మ్యాకవెంకయ్యపల్లి, నర్సింహునిపేట గ్రామాలలో ప్రజా ఆశీర్వాద యాత్ర, ఎన్నికల ప్రచారం మంగళవారం నిర్వహించారు. బతికపల్లి గ్రామంలో నాయకులు క్యాస జైపాల్ రెడ్డి, క్యాస రఘునంధన్ రెడ్డి, పలువురు నాయకులు మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. మహిళలు ఆయనకు నుదిట తిలకం దిద్ది ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటా తిరుగుతూ బిఆర్ఎస్‌కు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. తన పదవి కాలంలో 14 ఎళ్ల నుంచి చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ఆయన ప్రజలకు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, మురికి కాలువలు, సంఘ భవనాలు, వైకుంఠధామాలు నిర్మించామని, పల్లె పకృతి వనాలు అందుబాటులోకి తెచ్చుమన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రంలో కూడ ఆమలు కావటం లేదని తెలిపారు. ఎన్నికలు వచ్చాయాంటే కొందరు నాయకులు ప్రజాక్షేత్రంలోకి వచ్చి హడావుడి చేస్తారని ప్రజలు వారిని నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న. జడ్పీటీసీ కాసుగంటి రాజేంధర్ రావు, ఎంపీపీ గోలి శోభ సురేంధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, పెగడపల్లి, నంచర, నందగిరి వ్యవసాయ



సహకార సంఘం అధ్యక్షులు వోరుగంటి రమణరావు, మంత్రి వేణుగోపాల్, కర్ర భాస్కర్ రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేంధర్ రెడ్డి, నాయకులు ఇరుగురాల ఆనంద్, జిట్టబోయిన కొండయ్య, గాజుల రాకేష్, ఇనుగండ్ల కరుణాకర్ రెడ్డి, ఇనుగండ్ల లక్ష్మీ మోహన్ రెడ్డి, నెరువట్ల బాబుస్వామి, ఉప్పులంచ లక్ష్మణ్, బాలసాని శ్రీనివాస్, కోరుకంటి రాజేశ్వర్ రావు, సాయిని రవి, అన్నెమల్ల కాంతయ్య, తోట మోహన్ రెడ్డి, సుంకరి మమత రవి, ఆరెల్లి లక్ష్మీరాజం, తోడెటి లోకేష్ యాదవ్, నామ సురేంధర్ రావు, పూల్లూరి సత్యనారయణ, మాదారాపు కర్ణాకర్ రావు, తాటిపాముల రాజు, గండ్ర ప్రవీణ్ రావు, సంజీవ రెడ్డి, జానీ పాష, వెంకట్ రెడ్డి, వెల్మ సత్యనారయణ రెడ్డి, రహీం, పెద్ది సంతోష్, పలుమారు విజయ్ యాదవ్, తడగొండ సాగర్, షేక్ షఖీల్, సొల్లేటి సంతోష్, నాగుల రాజశేఖర్ గౌడ్, జేరిపోతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంసీసీ, యంసీఎంసీ కాల్ సెంటర్‌లను పరిశీలించిన కలెక్టర్





**కరీంనగర్, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన ఎంసీసీ, ఎంసీఎంసీ, మీడియా సెంటర్, కాల్ సెంటర్ ఇతర అన్ని ఎన్నికల విభాగాలను జిల్లా రెవెన్యూ అధికారితో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మంగళవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. ఎన్నికలు ముగిసే వరకు అన్ని విభాగాలలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల ప్రవర్తన నియావళి ఉల్లంఘన జరగకుండా చూడాలని, వివిధ అనుమతుల కొరకు వచ్చే ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. వివిధ వీడియోలు, టెలివిజన్‌లలో ప్రసారమయ్యే ఇంటర్వ్యూలు, రాజకీయ పరమైన కార్యక్రమాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పవన్‌కుమార్, సమాచార సహాయ సంచాలకులు అబ్దుల్‌కరీమ్, డీఈ సీ.హెచ్‌కొండయ్య, డీఐవో శివరాములు, డీసీవో రజనీకాంత్, ఏఈఐఈ ఉషారాణి, ఏపీఆర్‌వో వీరాంజనేయులు, రాంబాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇచ్చింది సోనియమ్మ తల్లి

**- ఒక్కసారిగా ఆ తల్లికి రాష్ట్రంలో అధికారం కట్టబెడదాం**

**- కుటుంబపాలనకు సమాధి కడదాం.. కాంగ్రెస్ అభ్యర్థి ఓడితల ప్రణవ్**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓడితల ప్రణవ్ హుజురాబాద్ మండలంలోని శాలపల్లి-ఇందిరానగర్, చెల్పూర్, రాజపల్లి, గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. మహిళలు విజయతిలకం దిద్ది స్వాగతం పలికారు. మండలంలో మేజర్ గ్రామపంచాయితీ అయిన చెల్పూర్ గ్రామంలో ఆశేశంగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి ఓడితల ప్రణవ్‌బాబు మాట్లాడుతూ కల్లబొల్లి కబుర్లతో అధికార దాహంతో, చేసిన ఆవినీత సొమ్ముసరిపడక, ఓట్ల కోసం వస్తున్న బిఆర్ఎస్, బిజెపి పార్టీలను వారి చేసిన అభివృద్ధి ఎందో నిలదీయాలంటూ ప్రణవ్‌బాబు ప్రజలకు విజ్ఞప్తి చేసారు. బేమాన్ అన్న ఉర్దు పదానికి నిలువెత్తు ధర్పణం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ అని, ఆనాడు 2014లో ఏఐసిసి ఆనాటి అధ్యక్షురాలు సొనియమ్మ దయ లేకుంటే దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించేదా..? తెలంగాణ ఇస్తే సొనియమ్మ ఆఫీసులో చపరాసిగా పనిచేస్తానన్న కేసిఆర్ దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానన్న కేసిఆర్..? జూట మాటలకు పుట్టినిల్లుగా మారాడని, ఇంతకుమించిన బేమాన్ దేశంలో మారేవ్వరు లేరన్నారు. రాజకీయ పార్టీలలో అందులో కొనసాగుతున్న నాయకులలో ఇమాన్‌దారి తనం ఉండాలని, అది బిఆర్ఎస్‌పార్టీలో కరువైందని ఓడితల ప్రణవ్‌బాబు తీవ్రంగా దుయ్యబట్టారు. సిద్ధాంతాలు లేని రాష్ట్ర సిఎం ధనార్జనే ధ్యేయంగా కుటుంబపాలన కొనసాగిస్తున్నాడని, ఆ పాలనకు రాష్ట్ర ప్రజలు ఈ నెల 30వ తేదిన చరమగీతం పాడబోతున్నారని ప్రణవ్‌బాబు జోస్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత తెలంగాణ కోసం బలిదానం చేసుకున్న కుటుంబాలను విస్మరించారన్నారు. హుజురాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ పెద్ద మెజార్టీతో గెలవబోతున్నదని అవి మీ అందరి ఆశీస్సులు అన్నారు. చెల్పూర్ లాంటి మేజర్ గ్రామపంచాయితీ 70 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోలేదంటే వారి అసమర్ధ




పాలనకు ఈ గ్రామమే నిదర్శనం అన్నారు. చెల్పూర్‌లో ఉన్న పెద్దచెరువు, చిన్న చెరువులను, దాని మధ్యలో ఉన్న ప్రధాన కాలువను మరమ్మత్తులు చేసి, చెరువు కట్టపై రోడ్డు వేయిస్తామని, కాలువ వల్ల ఊరికి ప్రమాదం లేకుండా కాలువ పొడవున రోడ్డును నిర్మించి ఇరువైపులా లైనింగ్ చేయిస్తానన్నారు. విద్యావంతులైన ఈ గ్రామంలో ప్రత్యేక స్టడీ సెంటర్ ఏర్పాటు చేయిస్తానని, నిరుద్యోగ యువతకు కోచింగ్ సెంటర్ పెట్టిస్తానని గ్రామస్తులకు ప్రణవ్‌బాబు భరోసా ఇచ్చారు. మాయమాటలతో వస్తున్న వారిని ఇంత కాలం ఏం సాధించి పెట్టరో.. ప్రజలు నిలదీయాలని ప్రణవ్‌బాబు చేతులెత్తి నమస్కరించారు. మీ బిడ్డగా నియోజకవర్గ చరిత్రలోనే చిన్న వయస్సులో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని, ఒక్కసారి ఆధారించి, ఆశీర వ్వదించాలని ప్రాదేయపడ్డారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రస్తుత ఆరుగురు వార్డు సభ్యులు, మాజీ ఎంపిటిసిలతో పాటు యువకులు, మహిళలు 300పైగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ పొలంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, శాలపల్లి ఉప సర్పంచ్ మ్యాడద విద్యాసాగర్‌రెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షులు సమ్మెట సంపత్‌లతో పాటు పలువురు వార్డు సభ్యులు 4వేలకుపైగా పురుషులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రామగుండంలో మాయమైన 'సింహం' ?

**- ఎవరు చేశారా మ్యాజిక్ - వేరే నియోజక వర్గాలలో ప్రచారంలో ఉండి ఇక్కడ లేకపోవడం ఏమిటి ?**

**- నామినేషన్ల ఘట్టం ముగుస్తున్న ఎవరూ రాకపోవడంపై అనుమానాలు - ఇదో ఘాటైన రాజకీయ చర్చ**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం అసెంబ్లీ నియోజక వర్గంలో సింహం గుర్తుకు మహా క్రేజీ ఉంది. గత ఎన్నికలలో సింహం గుర్తుకు విపరీతమైన సంఖ్యలో ఓట్లు పడ్డాయి. మరి ఈ ఎన్నికలలో సింహం గుర్తు కనబడే అవకాశాలు కనిపించడం లేదు. వాస్తవానికి సింహం గుర్తు ఒక రాజకీయ పార్టీ గుర్తు. ఈ పార్టీ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థికి మాత్రమే జాతీయ ఎన్నికల కమీషన్ సింహం గుర్తును



కేటాయిస్తారు. భారత స్వాతంత్ర సమరంలో ఒకక గొప్ప చరిత్ర కలిగిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ పార్టీని స్థాపించారు. ఆ రాజకీయ పార్టీ ఇంకా అక్కడక్కడా దేశంలో బ్రతికి ఉంది. ఈ పార్టీకి ఆ రోజులలో సింహం గుర్తు కేటాయించారు. ఇక అప్పటి నుంచి అలాగే కొనసాగుతుంది. అయితే ఒక గొప్ప ఆశయాలతో ఏర్పడిన రాజకీయ పార్టీ కొందరు స్వార్థ ప్రయోజనాలకు వారికి అనుగునంగామార్చుకోవడం కొందరు ప్రజాస్వామ్య వాదులు మనోవేదన చెందుతున్నారు.

**రామగుండంకు సింహం ఇలా వచ్చింది ..** అసెంబ్లీ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసే వారి సంఖ్య పెరగడం వలన కోరుకున్న గుర్తులు రావడం లేదు. వచ్చిన గుర్తులను ప్రచారం చేయడానికి సమయం చాలా పడుతుంది. మనం చెప్పే గుర్తుల పేరుకు బ్యాలెట్ పేపర్‌పై వచ్చే గుర్తు కొన్ని సందర్భాలలో పోలికలు తేడా ఉండటంతో స్వతంత్ర అభ్యర్థులకు గుర్తు ఒక సమస్యగా మారింది. ఇందు వల్ల సింహం గుర్తును ఎంపకి చేసుకొని ఆ పార్టీ బాధ్యులను కలటిస్తే సింహం గుర్తు వచ్చేస్తుంది. అందుకోసం ఇక్కడ గత కొంత కాలంగా సింహం గుర్తు రామగుండం వచ్చింది. ఇక్కడ అసెంబ్లీ ఎన్నికలు మాత్రమే కాకుండా మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కూడా సింహం గుర్తుతో పోటీ చేశారు. రామగుండం కార్పొరేషన్ ఎన్నికలలో దాదాపు 23 మంది అభ్యర్థులు కార్పొరేటర్‌గా పోటీ చేసి, అందులో 9 మంది కార్పొరేటర్లు గెలుపొందారు. అంటే సింహం గుర్తు రామగుండంలో చాలా ప్రచారంలో ఉందని తెలుస్తుంది. రామగుండం రాజకీయాలలో తగిన పేరుండి గెలుపు సామర్థ్యం కలిగిన అభ్యర్థులకు కూడా సింహం గుర్తు రావడం లేదని కూడా ఆరోపణలు ఉన్నాయి. ఇక ఇదంతా ఎవ్వరి ప్రమేయం ఉందో అర్థం అయినప్పటికీ ఎవరూ ఏమి చేయలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. అంటే పెద్ద మెజిషియన్‌తో గొప్ప మ్యాజిక్ జరిగిందని పలువురు భావిస్తున్నారు.

# ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు పాటిస్తూ విధుల నిర్వహణ

మొదటి పేజి తురువాయి..



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది ఎన్నికల కమీషన్ మార్గ దర్శకాలను పాటిస్తూ ఎన్నికల విధులను నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఎన్నికల పరిశీలకులు అజయ్ వి.నాయక్, దీపక్ మిశ్రా, ఆర్.బాలకృష్ణన్, రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్, రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసన సభకు జరుగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియ ముగిసిన తరువాత పోటీలో ఉండే అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర ఈవిఎం యంత్రాలు సర్దుబాటు చేయాల్సి ఉంటుందని, అవసరమైతే బ్యాలెట్ యూనిట్లను జిల్లాకు అందించడం జరుగుతుందని, నవంబర్ 18న రెండవ దశ ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను మూడు రోజుల వ్యవధిలో పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల ప్రచారం సంబంధించిన సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల నుంచి వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లటో పాల్గొన్ని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు, అభ్యర్థులు అందించే దరఖాస్తులలో అధికరంగా రామగుండం నియోజక వర్గం నుంచి తిరస్కరణ చేయడం జరిగిందని, వీటిలో అత్యధికంగా సింగరేణి సంస్థ ఆవరణలో ప్రచారం నిర్వహించేందుకు వచ్చిన దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందని, రాజకీయ పార్టీల, అభ్యర్థులు ఒకే సమావేశానికి పలు మార్లు దరఖాస్తులు చేయడంతో మిగిలిన దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయని, వీటిని తగ్గించేందుకు రాజకీయ పార్టీలకు అవగాహన కల్పించామని అన్నారు. ఈవీడియో సమావేశంలో జిల్లా సహాకార అధికారి శ్రీమాల, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ తదితరులున్నారు.